కవిరాజ్ ఎన్. ఎన్. సేన్‌వారి
సిద్ధమకరధ్వజ
శరీరములోని అశక్తతను అణగద్రొక్కి మెదడుకు, అవయవములకు ఉత్సాహాన్ని కలిగించును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్.
18/1, & 19, లోయర్ చిత్పూర్ రోడ్డు, కలకత్తా - 1.

Regd. No M 1118

సంపుటం 46 సంచిక 243

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

బుధవారం 2-12-1959 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఐరిస్ సిరాలు
ఖాన్ ఒక కలములకు చాల మంచివి
రిసర్చ్ కెమికల్ లేబరేటరీస్, మద్రాసు-4, బెంగుళూరు-3.

రాజ్యాంగ సవరణ బిల్లు 2-వ క్లాజుకు లోక్‌సభలో ఓటమి

నవంబరు 27 న ఢిల్లీ విజ్ఞానభవన్‌లో అంతర్జాతీయ వ్యవసాయోత్పత్తిదారుల సమాఖ్య సమావేశం జరిగింది. రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, వ్యవసాయమంత్రి శ్రీ పంజాబ్‌రావ్ దేశముఖ్, సమాఖ్య అమెరికాశాఖ అధ్యక్షుడు శ్రీ జి. పటాన్ చిత్రంలో వున్నారు. శ్రీ దేశముఖ్ ఆహ్వానసంఘాధ్యక్షుడు.

ఐక్ ఆయూబ్ చర్చలు కాశ్మీర్ ప్రధానాంశం

పాకిస్తాన్ అధికారుల వెల్లడి

కరాచీ, నవంబరు 30: అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవరుకు, పాకిస్తాన్ అధ్యక్షుడు ఫీల్డుమార్షల్ అయూబ్‌ఖాన్‌కు మధ్య కాశ్మీర్ సమస్యమీదకూడా చర్చలు జరగగలవని తెలుస్తున్నది. శ్రీ ఐసెన్‌హోవరు ఇక్కడకు వచ్చినప్పుడు చర్చలలో కాశ్మీర్ సమస్యనుకూడా ప్రధానంగా ప్రస్తావించాలని శ్రీ అయూబ్‌ఖాన్ భావిస్తున్నట్టుగా పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

శ్రీ ఐసెన్‌హోవరు డిశంబరు 7 వ తేదీన ఇక్కడకు వస్తారు. తొమ్మిదవ తేదీన ఢిల్లీకి వెడతారు.

భారత-పాకిస్తాన్‌లవివాదంలో అమెరికా అధ్యక్షుడు మధ్యవర్తిత్వం వహించడమనే దేమీలేదని అమెరికా వర్గాలు స్పష్టంగా చెబుతున్నాయి. అయితే భారతపాకిస్తాన్‌ల సంబంధాలను గురించి శ్రీ అయూబ్‌ఖాన్ చెప్పగల విషయాలని శ్రీ ఐసెన్‌హోవరు శ్రద్ధగా తప్పక వినగలరని వివరించారు.

భారత-పాకిస్తాన్ వివాదాంశాలమీద అవసరమైన వివరాలను తాము సేకరిస్తున్నట్టు, అందులో కాశ్మీర్ సమస్య ప్రధానమైనదిగా వున్నట్టు పాక్ విదేశాంగశాఖ ప్రతినిధులు తెల్పడంచారు. పాకిస్తాన్, అమెరికా న్యాయమధ్య సమాలోచనలకు నిర్లక్ష్యమైన అంశాలంటూ మంగుగా, వివి నిర్లక్ష్యం జరిగినప్పటికీ, కిందివి మాత్రం తప్పక చర్చనీయాంశాలు కాగలవన్నారు: (1) టిబెట్‌రాన్ ఒడంబడిక రాజ్యాలను బలపరచడం (2) పాకిస్తాన్‌కు అదనంగా సైనిక, ఆర్థిక సహాయం. (3) ఈ సమస్యను మెరుగుపడిన పరిస్థితులద్వారా భారత పాకిస్తాన్ సంబంధాలు. (4) అఫ్గనిస్తాన్‌లో సోవియట్ దళాలవల్ల వస్తున్న ప్రమాదాలు.

చైనా-పాకిస్తాన్‌ల మధ్య సరిహద్దులను స్థిరపరచడానికి చైనాతో ఉద్దేశించిన చర్చలను గురించికూడా శ్రీ అయూబ్‌ఖాన్ అమెరికా అధ్యక్షునికి వివరించగలరనికూడా చెప్పారు. చైనాతో సరిహద్దుల సమస్య శాంతియుత పరిష్కారాన్ని పాకిస్తాన్ కోరగలదని, అందుకు అనువుగా సమాలోచనలు జరగాలని పాకిస్తాన్ సూచించదలస్తున్నది. (పాకిస్తాన్‌లోని గిల్గిట్, హుంజా ప్రాంతాలలో కొన్ని తమకు రావాలని చైనా ప్రచురించిన చిత్రపటాలు చూపుతున్నాయి).

అఫ్గనిస్తాన్‌లో పాక్ సరిహద్దులకు సమీపంగా సోవియట్ నిపుణుల పహారాతో సైనికరీత్యా ఏర్పాట్లు జరుగుతున్నవని. కాబూల్ రేడియోనుంచి పాకిస్తాన్ వ్యతిరేక ప్రచారం జరుగుతున్నదని, దీనినిబట్టి అఫ్గనిస్తాన్ నుంచి తమకు వస్తున్న ప్రమాదాలను శ్రీ అయూబ్‌ఖాన్ అమెరికా అధ్యక్షునికి వివరించగలరట కూడా.

2/3 వంతులు మెజారిటీరాని స్థితి: క్లాజు బిల్లులో చేరదని ప్రకటన

బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 1: రాజ్యాంగ చట్టం (ఎనిమిదవ) సవరణ బిల్లులో రెండవ క్లాజు ఇవాళ లోక్‌సభలో ఓడిపోయింది. రావలసిన 2/3 వంతుల మెజారిటి రాలేదు.

అనుకూలంగా 248 ఓట్లు మాత్రము, ప్రతికూలంగా 24 ఓట్లు వచ్చాయి. 2/3 వంతుల మెజారిటికి 253 ఓట్లు రాలేదు. కాబట్టి ఈ క్లాజు బిల్లులో భాగంగా వుండబోదని సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగారు ప్రకటించారు. రెండవ క్లాజు మినహాయించి 285-4 ఓట్లతో రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభ ఆమోదించింది.

అంతక్రితం సవరణ బిల్లు ప్రథమ పఠనాన్ని లోక్‌సభ 291.9 ఓట్లతో ఆమోదించింది.

పార్లిమెంటులోనూ, రాష్ట్ర శాసనసభలలోనూ షెడ్యూల్డు జాతులు, కులాలవారికి స్థానాలు ప్రత్యేకించే పద్ధతి మరో 10 ఏళ్ళపాటు కొనసాగించాలని ఈ బిల్లు ఉద్దేశ్యం.

ఇవాళ ఓటింగ్‌కు సభాపతి ఉత్తర్వు చేసేముందు, నిన్న ఓటింగ్ వాయిదా వేయడం ప్రకరమేనా అన్న అంశంపై చర్చ జరిగింది. సభాపతి నిన్నటి చర్చ పమర్శిస్తూ మాట్లాడిన అనంతరం, ఇది పార్లమెంటు చరిత్రలోనూ, గుర్తింపు ప్రజాస్వామ్యానికి పెరుపు అంటూ రిపబ్లికన్ పార్టీ సభ్యులు సభనుంచి వెళ్ళిపోయారు.

భాయీ సాబ్

"మద్యపాన నిషేధం మంచిదే నని నా వాదన; ఈ రోజే ఒక బహిరంగ సభలో దాన్ని సమర్థిస్తూ మాట్లాడి వచ్చా."

పెనిసిలిన్ తయారీ

కేంద్ర మంత్రి హామీ

న్యూఢిల్లీ, నవంబరు 30: ప్రభుత్వ యాజమాన్యం క్రింద ఉన్న పింప్రీలోని ఫాక్టరీలో నాణ్యమైన పెనిసిలిన్ తయారు అయ్యేటట్లు చూడడానికి వలసిన చర్యలు అన్నీ ప్రభుత్వం జరుపుతుందని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ ఈ వేళ లోక్‌సభలో హామీ ఇచ్చారు.

ప్రేలుడుపై విచారణ

శ్రీ నెహ్రూ హామీ

న్యూఢిల్లీ, డిశంబరు 1: ఆవన్‌పాలీ సమీపంలో జమూరియాపద్ద ఆదివారం నాడు జరిగిన ప్రేలుడు గురించి కేంద్ర ప్రభుత్వం విచారణ జరుపుతుందని నేడు లోక్‌సభలో ప్రధాని శ్రీ నెహ్రూ హామీ యిచ్చారు.

ఈశాన్య సరిహద్దుపై విమానాలు

టిబెట్ నుంచి వచ్చినట్లు లోక్‌సభలో వెల్లడి

కాల్చివేయాలని సభ్యుల సూచన: ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నిరాకరణ

న్యూఢిల్లీ, డిశంబరు 1: సెప్టెంబరు నెల మూడవవారంలో గుర్తు తెలియని కొన్ని విమానాలు భారత ఈశాన్య ఏజెన్సీ ప్రాంతాలమీదుగా ఎగురుతూ కన్పించాయని ఉపవిదేశాంగ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు రాజ్యసభలో శ్రీ అమిలోక్‌చంద్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ విమానాలు టిబెట్ వైపునుంచి రావడంగాని, టిబెట్ వైపు ఎగిరి వెళ్లడంకాని జరిగిందనికూడా ఆమె వివరించారు.

దీనిపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు ప్రధాని శ్రీ నెహ్రూ సమాధానం చెబుతూ గుర్తుతెలియని విమానాలు ఇలా ఎగురుతూ వెళ్లినప్పుడు కాల్చివేయగూడదనే సూచనలను నిరాకరించారు. యుద్ధంలో వున్నప్పుడు మినహా మామూలుగా ఏ దేశంలోనూ ఇలా జరగరాదన్నారు.

ఇలా వచ్చిన విమానాలను గుర్తుపట్టడానికి ఎలాంటి ప్రయత్నాలు జరిగినవని ప్రశ్నకు శ్రీ నెహ్రూ సమాధానం చెబుతూ మామూలు పద్ధతులు అనుసరించామని, ప్రజాక్షేమమన్న దృష్ట్యా కొంత కచ్చితమైన వివరాలు చెప్పడానికి వీలు పడదన్నారు. కొత్త రకం విమానాలు ఎత్తుపై విపరీతమైన వేగంతో పోతూ వుంటాయి. కొన్ని సెకండ్లలో వేగాలని గుర్తుపట్టడం అసాధ్యం. అసంభవం కూడా. అదీకాక ఎత్తుగా పోతున్నప్పుడు వైమానికుడు తప్పకు తెలియకుండానే హద్దులను అతిక్రమించవచ్చు. భౌగోళికమైన హద్దులు సామాన్యంగా తెలియకపోవచ్చు. కాని కొన్ని సందర్భాలలో కావాలని పరిహద్దులను అతిక్రమించవచ్చుకూడా.

శ్రీ ఆర్. పి. సిన్హా: ఇలాంటి విమానాలను కాల్చి పడగొట్టమని పరిహద్దులలోని సైన్యానికి ఆదేశించారా?

శ్రీ నెహ్రూ: అలాంటి ఆదేశాలు ఇవ్వలేదు. మామూలు పరిస్థితులలో ఇలా జరగదు: యుద్ధంలో వుంటేగాని ఏదేశమైనా ఇలా చేయదు.

శ్రీ సిన్హా: విదేశాల విమానాలు మన ప్రాంతాలకు వచ్చి పరిశీలించడం ఇవం లేదు. ప్రజలు దీనిని గురించి శ్రద్ధ తూపుతున్నారు. కనక ప్రభుత్వం ఈ విషయంలో తీసుకునే చర్యలుఏమిటో వివరిస్తారా?

శ్రీ జస్వంతసింగ్: ఇలాంటి విమానాల రాకను నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

శ్రీ నెహ్రూ: వాటిని నివారించడానికి ప్రయత్నిస్తాం. మన మామూ తమ హద్దులను ధిక్కరించామని మన పొరుగునవున్న పాకిస్తాన్, చైనాలుఫిర్యాదు చేశాయి. వారి అతిక్రమణలను గురించి మనమూ ఫిర్యాదుచేశాము: కనక సంఘటనల పంచిచెడ్డలలోలికి నేను పోవడం లేదు. హద్దుల అతిక్రమణలు ఒకప్పుడు అనుకోకుండా జరుగుతాయి. ఒకప్పుడు కావాలని జరుగుతాయి. విమానాన్ని పట్టగొట్టగలిగితే, గుర్తుపట్టవచ్చుకూడా. విమాన వ్యతిరేక కత్తుల్లు వగైరా ఏర్పాట్లూవుంటేనే విమానాలు పడగొట్టవచ్చు. శాంతికాలంలో ఇలాంటివి సామాన్యంగా జరగవు.

నమూనా స్థేళ్లు త్వరలో ప్రభుత్వ తుది నిర్ణయం

న్యూఢిల్లీ, డిశంబరు 1: భారత ప్రభుత్వంలో వివిధశాఖల ఉద్యోగులకు నమూనా వేతన ప్రమాణాలను వేతనసంఘం సిఫారసు చేసింది. వీటిని ప్రభుత్వం ఇంకా పరిశీలిస్తున్నది. "అవసరమైన మార్పులతో వాటిని ఆమోదించడం జరుగుతుందా"ని శ్రీ తుల్సీదాస్ జాదవ్ లోక్‌సభలోను, శ్రీ గోపాలరెడ్డి రాజ్యసభలోను నిన్న ప్రకటించారు.

వేగాయమ్మపేట పాఠశాల మూసివేత

హైదరాబాదు, నవంబరు 30: వచ్చే విద్యాసంవత్సరం నుండి తూర్పు గోదావరిజిల్లా వేగాయమ్మపేటలోని ఎస్. యం. హెచ్. మాధ్యమిక పాఠశాలను ఎత్తివేయాలని విద్యాశాఖ డైరెక్టరు ఆదేశించారు. పిల్లల చదువుకు ఇతరత్రా ఏర్పాటు చేసుకోవలసిందిగా డైరెక్టరు ఆ ప్రాంతీయులను కోరారు.

కొత్త జీతాలు ప్రభుత్వానికి భారం

పార్లమెంటులో మంత్రుల ప్రకటన

విపరిణామాల నివారణకుకృషి

సెలవుల తగ్గింపు: పని హెచ్చింపు

అందరికీ విధిగా ప్రావిడెంట్ ఫండ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 1: కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కొత్త జీతభత్యాలు యివ్వడంవల్ల సాలుకు 16 కోట్ల రూపాయలు, పింఛను మొత్తాలు పెరగగలందువల్ల సాలుకు రెండు కోట్ల రూపాయలు, వెరసి 18 కోట్ల రూపాయలు అదనంగా ఖర్చుకావడం ప్రస్తుత ఆర్థిక స్థితిగతుల దృష్ట్యా ప్రభుత్వానికి చాలా పెద్ద భారమని, ఇందువల్ల ద్రవ్యోల్బణం పెరగకుండను, ఇతర విపరిణామాలు రాకుండను ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటుందని లోక్‌సభలో ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్, రాజ్యసభలో రెవిన్యూ వౌర వ్యయ శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నిన్న చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

కేంద్రవేతన నిర్ణాయక సంఘం నివేదికను, దాకిపై ప్రభుత్వ నిర్ణయాలను పార్లమెంటు ప్రస్తుత సమావేశంలో చర్చించదలచునని ఉభయ సభలలోను సభ్యులుకోరారు.

నివేదికను వ్యవధి నిర్ణయించదలచునని లోక్‌సభలో శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ (స్వతంత్రుడు), రాజ్యసభలో శ్రీ ముల్కా గోవిందరెడ్డి (సోషలిస్టు) సూచించారు.

వీరిని తగు ప్రతిపాదనకు నోటీసు యివ్వవలసిందిగా సభాధ్యక్షులు ఆదేశించారు.

కేంద్రవేతన నిర్ణాయక సంఘం సిఫారసుల పూర్వాపాలు పత్రికలకు ముందే ఎలా పొక్కినవని రాజ్యసభలో మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారిని కాంగ్రెసు సభ్యుడు శ్రీ జె. ఎస్. బిష్ట్ అడిగారు. దర్యాప్తుచేస్తామని ఆయన సమాధానమిచ్చారు. ఈ విషయమై జోయాంగ శాఖ ఒక ప్రకటన చెయ్యగలదు.

కేంద్ర వేతన నిర్ణాయక సంఘం సిఫారసులలో ప్రభుత్వం ఆమోదించిన

(4 వ పేజీ చూడుడు)

చంద్రమండలానికి రాకెట్ ప్రయోగం

వాషింగ్టన్, నవంబరు 30: చంద్రమండలానికి రాకెట్ పంపడంలో అమెరికా వరుసగా ఆరుసార్లు విఫలమైనందున అంతరిక్ష పరిశోధనలో రష్యాకంటె అమెరికా బదేళ్లు వెనుకపడివున్నదని ఇక్కడి ప్రవీణులు భావిస్తున్నారు.

అమెరికా పదాతిదళం పరిశోధన, అభివృద్ధిశాఖ మాజీఅధినేత లెఫ్టినెంట్ జనరల్ జేమ్స్ ఎమ్. గావిన్ ఒక పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ అంతరిక్ష పరిశోధనలలో రష్యనులతో కలుసుకోడానికి అమెరికా ఎట్టి ప్రయత్నమూ చెయ్యడంలేదని విమర్శించారు.

ఇథియోపియా యువరాజు ఆభరణాల పేటిక అదృశ్యం

ఎవరికైనా దొరికితే ఇవ్వవలసిందిగా బొంబాయి పోలీసు అధికారుల విజ్ఞప్తి

బొంబాయి, నవంబరు 30: భారతదేశంలో రెండు వారాలపాటు పర్యటించి క్రిందటి వారం తిరిగి వెళ్ళిన ఇథియోపియా యువరాజు ఆభరణాల పెటికె ఈదేశంలో పోయినదని ఇక్కడి అధికార వర్గాలువారు చెప్పారు.

ఆ పెట్టెలో 'షీబారాణి' కంఠెగా ప్రసిద్ధి చెందిన నగఉన్నది. దాని విలువ లక్షరూపాయలకు పైగా ఉన్నది. యువరాజు చిహ్నం ఉన్న బంగారు 'పెండెంటు'ఒకటి రత్నాలు పొదిగినది అ కంఠెకు జతి. ఆ పెట్టెలో అయిదు బంగారు ఉంగరాలు కూడా ఉన్నవి.

యువరాజు రాజభవన్‌లో ఉండగా నవంబరు 26 వ తేదిని పోలీసు అధికారులను పిలిపించి ఆ పెట్టెపోయిన సంగతి తెలియ పరిచారు. యువరాజు ఆ పెట్టెను తన పర్యటనలో జయపూర్ మాత్రమే ఒక్కసారి తెరిచి ఉన్నారు. అక్కడినుంచి బొంబాయికి రాగానే అది పోయిన సంగతి తెలుసుకొన్నారు.

ఈ లాంటి సంఘటన జేరానికి అప్రతిష్ఠ చేకూర్చేది కనుక దొరికితే దానిని అధికారులకు అప్పగించాలని బొంబాయి పోలీసు అధికారులు విజ్ఞప్తి చేశారు.

DEEPAK
దీపక్ S I L బ్రాండ్
BRAND

ముళ్లతీగెలను స్వయం చలనముతో తయారుచేసే యంత్రం

తయారుచేసినవారు:
ఇంటర్‌నేషనల్ స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్
కలకత్తా * బాంబే * మద్రాస్ * బెంగుళూరు



1. మెకానిజం లేలిక, కాని దిట్టమైన నిర్మాణము.
2. లేలికగా నడువవచ్చును.
3. హెచ్చు ఫలితము.
4. ఒకేతీరు ముళ్ళతీగె తయారు చేయును.

విశేష పరిశోధనలపై తయారైనవి. అనేక నిలిత పరీక్షలకు గురికాబడి, ఉత్పత్తిలోను, నడకలోను, నిర్మాణ సౌకర్యములోను, శ్రేష్ఠమైన విదేశీయంత్రమునకు సమానమైనవని ఋజువుకాబడినవి. ముఖ్యభాగములన్నియు అరగని, త్రుప్పుపట్టని లోహంతో తయారైనవి.

యంత్రము బిగించుటకు, నడక సాగించుటకు, ఇండియాలో యే ప్రాంతమునకైన, మా సాంకేతిక సహాయము పంపబడును.

సోల్ ఏజంట్లు:
వెస్ట్ ఎండ్ ట్రేడింగ్ కం॥ ప్రైవేట్ లి॥
91, నేతాజీ సుభాష్ రోడ్, కలకత్తా-1.
తంతి: VATICO ఫోన్: 22-1295

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
కిల్‌బర్న్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి సిటీ. పశ్చిమబెంగాల్ రాష్ట్రీముమినహా ఇండియాకంతకు మరియు, విదేశాలకు.
ఫోర్టు హౌస్, కలకత్తా-1.
తంతి TACCO

PRASA.I.S.I

ది ఆంధ్ర హ్యాండులూం వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్, విజయవాడ-2.

మహాజన సభ నోటీసు

ఆంధ్ర హ్యాండ్‌లూం వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్. యొక్క సప్తమ మహాజనసభ. విజయవాడ, గవర్నరుపేటలో నున్న షాహాన్ షా మహాల్‌లో ది 21-12-1959 సోమవారం, మధ్యాహ్నం గం॥ 2 లకు సంఘ నిబంధనల ననుసరించి కార్యవర్గ సభ్యులను (Board of Directors) ఎన్నుకొనుట జరుగును. గావ ఈ సంఘము మెంబర్లందరు మహాజనసభకు హాజరు కాగోరుచున్నాను.

విజయవాడ, 30-11-1959. } (సం) ఆర్. గజపతి, జి.జె.సి మేనేజరు.

NVKR'S

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీత భత్యాలు: సెలవులు

వేతనసంఘం చేసిన మరికొన్ని సిఫార్సులు

న్యూఢిల్లీ, డిసెంబరు 1: వేతనసంఘం కేంద్రప్రభుత్వోద్యోగులకు ప్రస్తుతంవున్న పబ్లిక్ సెలవు రోజులను 16 కు తగ్గించాలని, కాజువల్ సెలవురోజులుసంవత్సరంమొత్తంమీద 15 గాక 12మాత్రమే వుంచాలనీ సిఫార్సుచేసింది. (ఈ సిఫార్సులలో చాలా వాటిని నిన్ననే ప్రచురించాము; మిగతా వివరాలను ఇక్కడ ప్రచురిస్తున్నాము.)

రైల్వేలు: (జీతాల స్కేళ్లు, ప్రతి స్కేలు క్రింద ప్రధాన వర్గాలు)

చీఫ్ కంట్రోలర్. హెడ్ టికెట్ కలెక్టర్, హెడ్ ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్, ఇన్ స్పెక్టర్ - కమర్షియల్, ఇన్ స్పెక్టర్ - లోకో - ఇన్ స్పెక్టర్ - (ట్రాన్స్పోర్టేషన్), సీనియర్ సూపరింటెండెంటు, డిప్యూటీ సీనియర్ సూపరింటెండెంటు: యార్డు ఫోర్ మెన్, యార్డు మాస్టర్ 450-25-575.

డిప్యూటీ చీఫ్ కంట్రోలర్, హెడ్ టికెట్ కలెక్టర్, హెడ్ ట్రావెలింగు టికెట్ ఎగ్జామినర్, ఇన్ స్పెక్టర్ కమర్షియల్ - ఇన్ స్పెక్టర్ - (ట్రాన్స్పోర్టేషన్), ఇన్ స్పెక్టర్ - (లోకో), పవర్ కంట్రోలర్ సీనియర్ సూపరింటెండెంట్, డిప్యూటీ సీనియర్ సూపరింటెండెంటు, యార్డు ఫోర్ మెన్, యార్డు మాస్టర్, ఈ అందరికి 370-20-450-25-475.

లోకో ఇన్ స్పెక్టర్, పవర్ కంట్రోలర్ 335-15-485. (రూ. 260-350, రూ. 300-400 ఈ రెండు గ్రేడ్లు కలిపేట్లయితే ఎవ్వడటచిన గ్రేడు.)

చీఫ్ వైర్ లెస్ ఇన్ స్పెక్టర్, డ్రైవర్ గ్రేడు ఎ, హెడ్ టికెట్ కలెక్టర్, హెడ్ ట్రావెలింగు టికెట్ ఎగ్జామినర్, ఇన్ స్పెక్టర్ - కమర్షియల్ - ఇన్ స్పెక్టర్ - (ట్రాన్స్పోర్టేషన్, ఇన్ స్పెక్టర్ - లోకో, పవర్ కంట్రోలర్ సెక్షన్ కంట్రోలర్ గ్రేడు 1, స్టేషన్ మాస్టర్, యార్డు ఫోర్ మెన్, యార్డు మాస్టర్ ...తో అందరికి 335-15-425.

సెక్షన్ కంట్రోలర్ 270-10-290-15-425 (1, 2 గ్రేడులను కలిపివేసినచో)

సెక్షన్ కంట్రోలర్, గ్రేడు II రు 270-10-290-15-380.

అసిస్టెంట్ యార్డ్ ఫోర్ మన్, అసిస్టెంట్ యార్డ్ మాస్టర్, చీఫ్ హెడ్ బుకింగ్ క్లార్కు, చీఫ్ హెడ్ గూడ్స్ క్లర్కు, చీఫ్ హెడ్ లగేజి క్లార్కు, హెడ్ సిగ్నలర్, హెడ్ టికెట్ కలెక్టర్, హెడ్ ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్, హెడ్ ట్రెయిన్స్ క్లార్కు, ఇన్స్పెక్టర్ (కమర్షియల్), ఇన్స్పెక్టర్ (ట్రాన్స్పోర్టేషన్), సీనియర్ మాస్టర్, యార్డ్ ఫోర్ మన్, యార్డ్ మాస్టర్, ఈ అందరికి రు 250-10-290 15-380.

డ్రైవర్ (గ్రేడ్ బి రు. 210-10-290-15-320 ఇబి-15-380.

అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ (కమర్షియల్), అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ (ట్రాన్స్పోర్టేషన్), అసిస్టెంట్ సీనియర్ మాస్టర్, అసిస్టెంట్ యార్డ్ ఫోర్ మన్, అసిస్టెంట్ యార్డ్ మాస్టర్, చీఫ్ హెడ్ బుకింగ్ క్లార్కు, చీఫ్ హెడ్ గూడ్సు క్లార్కు, చీఫ్ హెడ్ లగేజి క్లార్కు, సిగ్నలర్, డ్రైవర్ (ట్రెయిన్స్ డు-మెరైన్), గార్డ్ గ్రేడు ఎ, హెడ్ సిగ్నలర్, హెడ్ ట్రెయిన్స్ క్లార్కు, మోటార్ మన్, సరంగ్ (మెరైన్), సీనియర్ మాస్టర్, వైర్ లెస్ ఇన్స్పెక్టర్, యార్డ్ ఫోర్ మన్, యార్డ్ మాస్టర్ - ఈ అందరికి రు 150-5-175-6-205ఇబి 7-240,

వైర్ లెస్ ఆపరేటర్ రు 130-5-160-8-200-ఇబి-8-256 ఇబి 8 280.

అసిస్టెంట్ సీనియర్ మాస్టర్, అసిస్టెంట్ యార్డ్ ఫోర్ మన్, అసిస్టెంట్ యార్డ్ మాస్టర్, డ్రైవర్ (సెకండ్ క్లాస్ సర్టిఫికెట్ మెరైన్) గార్డు గ్రేడు సి, సరంగ్ (మెరైన్) రు 130-4-170-ఇబి-5-200-ఇబి-5 225.

యార్డ్ ఫోర్ మన్, యార్డ్ మాస్టర్ రు. 130-4-170-ఇబి-5-200-ఇబి-5-225.

ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్ రు. 130-5-175-ఇబి-6-205-7-212.

పంటర్ గ్రేడ్ ఎ. రు. 130-4-170-ఇబి-5-200.

పంటర్ గ్రేడ్ బి. రు. 130-4-158.

ఫైర్ మన్ గ్రేడ్ ఎ, పంటింగ్ జమదార్ రు. 125-3-131-4-155

బుకింగ్ క్లార్కు, గూడ్సుక్లార్కు, లగేజి క్లార్కు సిగ్నలర్ రు. 110-4-150-ఇబి-4-170-5-180-ఇబి-5-200.

టికెట్ కలెక్టర్, ట్రెయిన్స్ క్లార్కు రు. 110 3-131-4 155-ఇబి-4-175-5-180.

కాబిన్ మన్, పంటింగ్ జమేదార్ రు. 110-3-125.

బ్రేక్ మన్, ఫైర్ మన్ గ్రేడ్ బి. 100-3-130.

కాస్ IV. రు. 55-1-60 (వయస్సు తక్కువ ఉద్యోగస్థులకు) రు. 70-1-80-ఇబి-1-85; 75-1-85-ఇబి-2-89; 75-1-85-ఇబి-2-95; 80-1-85-2-95; 75-1-85-ఇబి-2-95-ఇబి-3-110; 80-1-85-2-95-ఇబి-3-110; 85-2-95-3-110; 95-3-110.

నర్సు మాపు సిబ్బంది:

అన్ స్కిల్డ్ - 70-1-80 ఇబి-1-85; 75-1-85-ఇబి 2-95.

సెమిస్కిల్డ్ మరియు అన్ స్కిల్డ్ సూపర్వైజరీ 75-1-85-ఇబి-2 95; 75-1 85-ఇబి -2-9 -3-101-ఇబి-3-110; 85-2-95 3-110; 95-3-110.

స్కిల్డ్ 85-2 95-3-110; 85-2-95-3-110-ఇబి-3-128; 100-3-130; 100-3-130-ఇబి-3-142; 110-3-131; 110-3-131-4-143; 110-3-131-4-143-ఇబి-4-155; 110-3-131-4-143-ఇబి-4-171. ఇబి-4-175-5-180; 125-3-131-4-155; 125-3-131-4-163-ఇబి-4-175-5-180; 140-5-175; 150-5-180.

హెవీ స్కిల్డ్ 130-5-175-ఇబి-6-200-7-212; 150-5-175-6-205; 150-5-175-6-205-ఇబి-7-240; 175-6-205-7-240; 205-7-240

అదనంగా ఇవ్వబడిన మొత్తాన్ని రు. 5 నుంచి రు. 50 వరకు పరిమితం చేసేపద్ధతిలో యీ కొత్తస్కేలులో ప్రాంతీయక జీతాలను డజనువారీగా నిర్ణయించాలి. లోగా పాతస్కేలులలో ప్రస్తుత జీతం ఎదిరిలో ఉంటుందో కొత్తస్కేలులో దానికి సంబంధించిన డజనులో కొత్త జీతాన్ని నిర్ణయించాలి.

కర్మాగారాలలో సిబ్బందికి కొత్త జీతాలను నిర్ణయించేటప్పుడు ఒకే తిలటస్థుని అధ్యక్షతన ఇద్దరునిపుణులతో నియమించబడే ఉపసంఘాలకు అప్పగించాలని సిఫారసు చేయడమైనది.

ఇంటిఅద్దె అలవెన్సు, నగరభత్యం

ఇంటి అద్దె అలవెన్సు, నగరభత్యం చెల్లించే సందర్భంలో ఆయానగరాలను జనాభా ప్రాతిపదికగా వర్గీకరించే ప్రస్తుత విధానమే కొనసాగించబడాలి. అయితే ఎ.తరగతి (బొంబాయి- కలకత్తా) పట్టణాలలో ఉండే గజిటెడ్ ఆఫీసర్లకూ, నాన్ గజిటెడ్ ఆఫీసర్లకంటే, ప్రస్తుత విధానం ప్రకారం కూడ్సుగా బత్తెములను చెల్లించడం సమర్థనీయంకోగు. అందుచేత క్రింది ప్రకారం ప్రస్తుతపు రేట్లు సవరించబడాలని సిఫారసు చేయడమైనది.

ఇంటి అద్దె అలవెన్సు

నగరాల తరగతులు

	'ఏ'- (బొంబాయి, కలకత్తా)	'బి'- (5 లక్షలకు పైబడి మించిన జనాభాగల ఇతరపట్టణాలు)	'సి'- (1 లక్ష 5 లక్షలలోపు జనాభాగల ఇతర పట్టణాలు.)
	రు.	రు.	రు.
రు 75 లు లోపు జీతం గలవారికి	10	7.50	5
రు 75 నుంచి రు 100 వరకూ గలవారికి	15	10.00	7.50
రు 100 నుంచి రు 200 వరకూ గలవారికి	20	15.00	7.50

(రు. 150 లకు లోపు జీతం పుచ్చుకుంటున్నవారికి)

రు. 200 అంతకుపైవారికి	జీతంలో 10 శాతం	జీతంలో 7½ శాతం	—

నగర భత్యం

నగరాల తరగతులు

	ఎ	బి	సి
రు.150లలోపువారికి	జీతంలో 10 శాతం రు. 7.50 కు తగ్గకుండా రు.10.50 కు మించకుండా	జీతంలో 5 శాతం రు. 5 లకు తగ్గకుండా రు.10.00మించకుండా 500 రూలకులోపుజీతం తీసుకొనే వారందరికీ.	...
రు 150 లకు పైన రు 300 రూ లోపు జీతం తీసేవారందరికీ...	జీతంలో 8 శాతం రు 12.50 తగ్గకుండా రు 17 50 మించకుండా		...
రు 300 అంతకు మించినవారికి...	జీతంలో 6 శాతం రు 75 కు మించకుండా		

ఈలోగా గ్రేడ్లు అమలుజరిగే సందర్భంలో ప్రస్తుతం చెల్లించబడుతున్న మొత్తాన్ని తిగ్గించవలసి వచ్చినట్లయితే అది రెండు సంవత్సరాలలోగా తిగ్గించబడాలి. ఇంటి అద్దె అలవెన్సు చెల్లించే సందర్భంలో గజిటెడ్ ఉద్యోగులు నగరం హద్దులలోనే నివసించితీరాలనే నియమాన్ని రద్దుచేయవలసి ఉంది. నగరపరిహద్దులకు వెలుపలగా పనిచేసే కార్యాలయం ఉన్నప్పటికి, అది నగరానికి సమీపంలో ఉన్నట్లయితే, ఆ ఉద్యోగి అవసరార్థం నగరంలోనివసించవచ్చినప్పుడు ఆ నగరంలోఉన్నప్పుడు ఇచ్చేఇంటి అద్దె అలవెన్సునే చెల్లించాలి.

ప్రయాణ భత్యం

ప్రయాణాలకు పర్యటనలకు సంబంధించిన దినభత్యాలను ఇతరఖర్చుల అలవెన్సులను పునర్విమర్శించినట్లే ఉంది. బదిలీప్రయాణం సందర్భంలో ఇతర ఖర్చుల అలవెన్సును సగానికి తిగ్గించాలి. అందుకు మించి జరిగే ఉద్యోగికి మొత్తం రు 150 లకు మించకుండా నెలజీతం గల ఉద్యోగులకు చెల్లించాలి. కొన్ని కొన్ని పరిస్థితులలో ఉద్యోగి రిమార్కు చేసున్న ప్రభుత్వోద్యోగులకు కొలువుకు భౌతికంగా అనర్హులుగా భావించబడినవారికి తమ స్వంతఖర్చులకు చేరుకోడానికి వీలుగా ప్రయాణభత్యం చెల్లించాలి.

కార్యాలయానికి ఇంటికి రవాణా సౌకర్యాలు

ఇంటినుండి పనిచేసే చోటుకు చేరుకోవడానికి ప్రయాణ భత్యం చెల్లించకుండా ఉండే ప్రస్తుత పరిస్థితి మార్చవలసంలేదు. అయితే కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ఏదో ఒకరకం రవాణా సౌకర్యాలను కల్పించే విషయమై ఆలోచించవచ్చు. పెద్ద పెద్ద పట్టణాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు రవాణా ఇబ్బందులను తొలగించడానికి తగు సర్దుబాటు తీసుకోవాలి.

పనిగంటలు

ప్రభుత్వ కార్యాలయంలో సిబ్బంది పనిచేసే గంటలు ప్రస్తుతం తక్కువగా ఉంటున్నాయి. వాటిని పెంచడం సమంజసం. అయితే ప్రస్తుత పనిగంటలలో కొన్ని హెచ్చుపనిని రాబట్టడానికి ప్రయత్నించాలి. కొన్నిటే వారంతా రకరకాల ఉద్యోగులకు నియమించబడిన ప్రస్తుతం మొత్తం పనిగంటలను అలాగే కొనసాగించవచ్చు. అందరికీ ఒకవిధంగా పనిగంటలను నియమించవలసిన అవసరమూ లేదు. వీలూ కాదు. పారిశ్రామిక సిబ్బంది, ఇతర సిబ్బంది పనిచేసే సందర్భంలో అందరూ పారిశ్రామిక సిబ్బంది పనిచేసే కాలక్రమాన్నే పాటించాలి.

వారంవారీ సెలవు

ప్రస్తుతం ప్రతి శనివారం అరరోజు సెలవు ఇచ్చే కార్యాలయాలన్నింటికీ ఒక శనివారం విడిచి ఒక శనివారం పూర్తి సెలవు ఇవ్వాలి. మిగతా శనివారాల్లో పూర్తిగా రోజల్లా పని చేయాలి. ఇతర సిబ్బందికి వారంవారీ విశ్రాంతి ప్రస్తుతం అమలులోవున్న ఏర్పాటు మార్చవలసిన అవసరంలేదు. అయితే ఆపరేటింగు సిబ్బందికి మాత్రం వారంవారీ విశ్రాంతి సాధారణంగా 30 గంటలకు తక్కువ ఉండకూడదు. ఇందులో పూర్తిగా ఒక రాత్రి చేరివుండాలి. ఆపరేటింగు సిబ్బంది సెలవురోజున పని చేయవలసివచ్చినప్పుడు 2 సెలవు గడువులోగా విశ్రాంతి త్వరలో కొంపెన్సేటరీ సెలవు ఇవ్వాలి.

పబ్లిక్ సెలవులు

ప్రస్తుతం పబ్లిక్ సెలవురోజులసంఖ్య 16 కు మించినసందర్భాలలో వాటిని 16 కు తగ్గించివేయాలి. పబ్లిక్ సెలవులు ఏరోజుకోరోజు సిబ్బందిని 8 జాతీయ సెలవుదినాలకు అర్హులుగా పరిగణించాలి. అరోజుల్లో "వారికి పనినుంచి విశ్రాంతి ఇవ్వనిపక్షంలో వారికి డబ్బురూపేణా పరిహారం ఇవ్వాలి. పర్కు మాపు సిబ్బందికి ప్రస్తుతం ఎన్ని సెలవులు ఇస్తున్నారో ఇకముందుకూడా అన్నే సెలవులు ఇవ్వాలి. కాని ఏసందర్భంలోనూ ఆ సెలవులసంఖ్య 16 కు మించకూడదు. పారిశ్రామిక సంస్థలలో పనిచేసే పారిశ్రామికేతర సిబ్బందికి 1, పారిశ్రామిక సిబ్బందికి ఇచ్చేటన్ని సెలవులేఇవ్వాలి అర్హతగల ఉద్యోగికి పబ్లిక్ సెలవు నాడు పనిచేసినప్పుడు ఓవర్ టైము అలవెన్సు ఇవ్వాలి.

ఓవర్ టైము అలవెన్సు

నెలకు 500 రు. లకుమించనిజీతంతీసే నాన్ గజిటెడ్ సిబ్బందికిమాత్రమేకొన్ని నిర్ణీత నిబంధనలకు లోబడి ఓవర్ టైముల అలవెన్సును ఇవ్వాలి. ఆఫీసు సిబ్బంది విషయంలో ఒక పని రోజున నిర్ణీతమైన పని గంటలకు మించి 15 నిమిషాలు దాటి పని చేసినప్పుడే ఓవర్ టైము అలవెన్సును మంజూరు చేయవచ్చును. కర్మాగార సిబ్బంది విషయంలో నిర్ణీతమైన పనిగంటలకు మించి, కాని వారానికి 48 గంటలకు తగ్గకుండా పనిచేసినప్పుడు ఓవర్ టైము అలవెన్సు ఇవ్వాలి. ఈ విషయంలో వివిధ సంస్థలలో వ్యత్యాసాలను తిగ్గించడానికి వీలుగా నిర్ణీతమైన సామాన్య సూత్రాలను అనుసరించి యీ అలవెన్సు ప్రమాణాలను నిర్ణయించాలి. అన్ని సందర్భాలలోనూ ఇంటి అద్దె అలవెన్సు విలా జీతం అలవెన్సుల ప్రాతిపదికపై ఓవర్ టైము అలవెన్సు నిర్ణయించాలి.

కాజువల్ సెలవు

ఆఫీసు సిబ్బందికి కాజువల్ సెలవులను ఏడాదికి 15 రోజుల నుంచి 12 రోజులకు తగ్గించాలి. పబ్లిక్ సెలవు లేవీ ఇవ్వని లేదా పరిమితమైన పబ్లిక్ సెలవులు మాత్రమే ఇచ్చే ఆపరేటింగు సిబ్బంది, అటువంటి ఇతర సిబ్బందికి మాత్రం 15 రోజులు కాజువల్ సెలవు ఇవ్వవచ్చును. పర్కు మాపు సిబ్బందికి, ఇతర పారిశ్రామిక సిబ్బందికి ఏడాదికి 7 రోజులకాజువల్ సెలవుఇవ్వవచ్చును

ఇతర రకాల సెలవులు

పూర్తి జీతంపై ఇచ్చే 'ఎర్నడ్' సెలవును సర్వీసును బటి నిర్ణయించాలి. ఆఫీసు సిబ్బంది విషయంలో ఇది మొదటి 5 ఏళ్ళలో ప్రతి నెల సర్వీసుకు 1.75 రోజులుగాను, 15 ఏళ్ళ తర్వాత ప్రతి నెల సర్వీసుకు 2.5 రోజులుగాను ఉంటుంది. ఈ పరిమితులకు లోబడి సర్వీసును బట్టి వీరి నెలసరి ఎర్నడ్ సెలవు పరిమాణం మారుతుంది. ఏటా అరజీతంమీద ఇచ్చే 10 రోజుల సెలవు, పూర్తి జీతం మీద ఇచ్చే 10 రోజుల "సిక్ లీవు"కు తోడుగా యీ ఎర్నడ్ లీవు ఇవ్వబడుతుంది.

ముఖ్యంగా వైజ్ఞానిక, సాంకేతిక పాక సిబ్బందికి విద్యాభ్యాసంనిమిత్తం సెలవు ఉదారంగా మంజూరు చేయాలని సిఫార్సుచేశారు.

ఉద్యోగ విరమణ వయస్సు

ఇతర దేశాలలోని సివిలు ఉద్యోగుల రిటైర్మెంటు వయస్సును, ప్రజారోగ్య భీమాపథకాన్ని, మరణాల రేటు తిగ్గడాలను, కొనసాగుతున్న ఉద్యోగ విరమణ సంతోషకరమైనదే. ఇటీవలి కంటే ఎక్కువ కాలం జీవించడం, ఆర్థికాభివృద్ధి పెంచుతున్న పని ఆర్థిక వ్యవస్థలో సుశిక్షితమైన సిబ్బంది కొరతిగా ఉండడం, ఉద్యోగ కల్పనావాతావరణం, వీటి అన్నిటి దృష్ట్యా కనీసము ఉద్యోగ విరమణ వయస్సును అన్నితరగతుల ప్రభుత్వోద్యోగులకు 58 సంవత్సరాలకు పెంచాలని సిఫార్సుచేసింది. కాని వైజ్ఞానిక, సాంకేతిక సిబ్బందిని ఎక్స్టెన్షన్ ద్వారానాని, రెండేళ్లపాటు పునర్నియామకం ద్వారానాని పొడగించి 60 ఏళ్ళవరకు సర్వీసులో అట్టేపుంచవచ్చును.

రిటైర్మెంటు తర్వాత ప్రతిఫలం

కొంతకాలం పెంపరీ సర్వీసు చేసి తర్వాత పర్మనెంటు అయితే ఆ పెంపరీ సర్వీసుకూడా పెన్షను గుణించేటప్పుడు పూర్తిగా లెక్కలోకి తీసుకోవాలి. "క్వాలిఫయింగ్ సర్వీసు" "పూర్తి చేసిన సంవత్సరాల" కంటే 6 నెలలకు పైచిల్కు ఉంటే ఒకఅదన సంవత్సరపు పింఛను అదనంగా ఇవ్వవచ్చును. పింఛను విషయంలో బదులే 30 ఏళ్ళ "క్వాలిఫయింగ్ సర్వీస్" పూర్తి అయినతర్వాత గరిష్ట మొత్తం లభించేట్టుగా "డెత్-కం రిటైర్మెంటు గ్రాట్యుయిటీ" రేటును సవరించాలి.

పారిశ్రామిక సిబ్బందికి పర్మనెంటు అయిన తర్వాతి ప్రామాణిక పెన్షను పథకం వర్తింపజేయాలి. 5 ఏళ్ళ కనీససర్వీసు సర్వీసుకు తిగ్గకుండా సర్వీసుచేసిన తర్వాత రిటైరు అయే లేదా రిటైరుఅయే కేసులో తాత్కాలికోద్యోగులకు. పూర్తిచేసిన ప్రతివేడాది సర్వీసుకు నెల జీతంలో 1/8 వంతు రేటున టెర్మినల్ గ్రాట్యుయిటీ ఇవ్వాలని సిఫార్సుచేశారు. కొలువులో ఉండగానే చనిపోయే ఉద్యోగుల కుటుంబాల విషయంలో కొన్ని సిఫార్సులు చేయబడ్డాయి. ఒక ఏడాది కొలువు పూర్తి అయినతర్వాత చనిపోయే తాత్కాలికోద్యోగుల విషయంలో ఒకనెల జీతం మొదలు, 3 నెలల జీతంవరకు గ్రాట్యుయిటీ ఇవ్వవచ్చును. క్వాలిఫయింగు సెంటు ఉద్యోగుల కుటుంబాలకు 4 నెలల జీతానికి మించకుండా గ్యాట్యుయిటీ ఇవ్వవచ్చు. ఇంతకంటే రిటైర్మెంటు తర్వాతి లేదా రిటైరుచేయడం తర్వాతి పెన్షన్ల ప్రతిఫలాలకు సూచించిన రేట్లు ఎక్కువగా ఉంటే, పైరెండు సందర్భాలలో మరణపుగ్రాట్యుయిటీ రేట్లు ప్రకారమే ఇవ్వవచ్చును.

ప్రవిశ్వ క్వాలిఫయింగు సర్వీసును పూర్తిచేయకముందు మరణించే పర్మనెంటు ఉద్యోగి కుటుంబానికి కనీసం ఆరు నెలల "ఎమాల్యుమెంట్లకు" సమానమైన గ్రాట్యుయిటీ ఇవ్వాలని కూడా సిఫారసు చేశారు.

కాంట్రిబ్యూటరీ ప్రావిడెంటు ఫండులో చెరిన ఉద్యోగి మరణించిన తర్వాతి అతడు పెన్షను ఇవ్వదగిన ఎనాబిమెంటులో కాండీ ఉన్నట్లయితే అతనికి ఎంత మొత్తం ఇవ్వాలనే ఉండేదో ఆ మొత్తానికి, కడ్డీగా అతని ప్రవిడెంటుఫండు క్రింద ప్రభుత్వం జమకట్టిన నిధుల మొత్తానికీ, గల నేడమ అతని కుటుంబానికి గ్రాట్యుయిటీగా చెల్లించాలి.

బాలల పెన్షన్ పథకం

పరిణించిన ప్రభుత్వోద్యోగుల కుటుంబాల శ్రేయస్సుకు సంబంధించిన అనేక పథకాలను పరిశీలించిన పిమ్మట వారికి కలుగచేసిన ప్రస్తుత సౌకర్యాలు ఏర్పాటుస్థానే విరాళాల పద్ధతి పైబితం తుపులు, బాలల పెన్షను సౌకర్యపు పథకాన్ని ఒకదానిని అమలు జరపవలని కమిషను సిఫార్సు చేసింది. ఈ పథకంక్రింద ఉద్యోగితిని జీతంలో నుంచి కొద్ది మొత్తాన్ని విరాళంగా పడితున్నట్లయితే లేదా గ్రాట్యుయిటీలో కొంత భాగాన్ని వదులుకొన్నట్లయితే మరణించిన ఉద్యోగి తలకు వితంతువుకు జీవితాంతం లేదా పునర్వివాహంవరకు, ఉద్యోగి మరణించినప్పుడు పూచుతున్న పెన్షనులో లేదా మరణించిన వాటి తర్వాతిరోజున అతనికి వచ్చి ఉండే పెన్షనులో 50 వంతు పింఛనుగా ఇవ్వబడుతుంది. పోతే పిల్లలకు 18 ఏళ్ళవయస్సు వచ్చేవరకు లేదా వారు చదువుకునే కాలంలో, పిల్లల సంఖ్యనుబట్టి, పింఛనులో 1/12 వంతు మొదలు 1/8 వంతువరకు పింఛను ఇవ్వబడుతుంది. జీవనవ్యయం పెరిగినప్పుడు నెలకు రు. 200కు మించనిపింఛనుపుచ్చుకునే వ్యక్తులకు కొంత అదనపుసాయం మంజూరుచేసే విషయం ప్రభుత్వం పరిశీలించాలని సూచించబడింది. వైజ్ఞానిక, సాంకేతిక లేదా వృత్తిరంగాలలో పరిశోధన సంబంధమైన అర్హతలు లేదా ప్రత్యేకార్హతలు అవసరమైన ఉద్యోగాలకు 28 ఏళ్ళు నిండకతిత్యాతి ఉద్యోగులను నేకరించే సందర్భంలో పింఛను మరణం కమిటీ కాంట్రిబ్యూటరీ ఫండింగ్ సర్వీసు 15 ఏళ్ళకు మించని గడువును చెల్లించిన నిబంధనను పునః ప్రవేశపెట్టాలని కమిషను సిఫార్సుచేసింది.

వైద్య సౌకర్యాలు

వైద్య కేంద్ర ప్రభుత్వోద్యోగులందరికీ వీలు కాలపద్ధతి సౌకర్యాలను ఏర్పాటుచేయాలి. ఉద్యోగుల సంఖ్య అధికంగా ఉన్న అన్ని పోట్టలూ గాలు ఢిల్లీలోని విరాళాల పద్ధతి పథకం సమానాలా వైద్య సహాయ చికిత్సా సౌకర్యాలను ఏర్పాటుచేయాలి. పారిశ్రామికేతర సిబ్బందికి ఏ వైద్యసహాయ చికిత్సా సౌకర్యాలు ఏర్పాటుచేస్తారో అవి అన్నీ పారిశ్రామిక సిబ్బందికి వారికుటుంబాలకు కూడా ఏర్పాటు చేయాలి.

గృహసౌకర్యాలు

ప్రభుత్వోద్యోగులకు గృహసౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వానికి ఒక సమగ్రమైన కార్యక్రమం వుండాలి.

అవసరమైనటువంటి గృహస్థితి గృహాలను నిర్మించేటంతవరకూ చవుకగా ఉండే తాత్కాలిక వసతుల నిర్మాణ కార్యక్రమం అత్యావసరంగా నెలకు 150 రూ. లలోపు జీతంగల ఉద్యోగుల ఇంటిఅద్దె గరిష్ట మొత్తం అతని జీతంలో నూటికి ఏడున్నర వంతులకు మించకూడదు. ఒకచోటు నుంచి మరొకచోటకు బదిలీఅయి వచ్చిన ఉద్యోగులకు గృహవసతి విషయంలో ప్రాధాన్యం యివ్వాలి. ఈ సౌకర్యం లేకపోతే యింతకంటే ఎక్కువ ప్రతిఫలం ముట్టే విధులను నిర్వహించేచోటికూడా అద్దెలేకుండా ఇల్లు యివ్వాలి.

శలవు కాలంలో ప్రయాణ సౌకర్యాలు

రైల్వేలకు చెందిన అన్ని తరగతుల ఉద్యోగులకూ ప్రయాణ సౌకర్యాలు ఒకేవిధంగా ఉండాలి. అందరికీ సంవత్సరానికి ఒక ఉచిత ప్రయాణపు పాసు, రెండు పి. టి. ఓలు వుండాలి.

ఇతర ఉద్యోగులకు ప్రస్తుతం వున్న ప్రయాణ సౌకర్యాలు యికముందు కూడ వుండాలి. రిక్రూటర్ శెలవులకు, అర్హులైన పారిశ్రామిక సిబ్బందికీ, పర్కు మాపుకు సిబ్బందికీ కూడ వాటిని విస్తరింపజేయాలి. ఉద్యోగుల స్వస్థలాలు రైలుమార్గంలో లేని పక్షంలో తమ స్వస్థలంనుంచి సమీపంలోని రైలుసేవవరకు ప్రయాణం చేయడానికికూడ యీ సౌకర్యం వర్తింపజేయాలి. తమ కుటుంబాలను స్వస్థలాలలో వదిలివచ్చిన ఉద్యోగులకు వారికి మాత్రమే సంబంధించిన కొన్నిరాయితీలు సౌకర్యం వుంటుంది.

ప్రమోషన్లు, ప్రవర్తనపత్రాలు

పై సాయిలో ప్రమోషనులు యివ్వడానికి యోగ్యతే యిచ్చుముంగుకూడ ప్రధానంగా చూడాలి. క్రింది స్థాయిలోమాత్రం సీనియారిటీ, అర్హతల సిద్ధాంతాన్ని పాటించాలి.

ప్రత్యేక పరిజ్ఞానం అవసరమైన ఉద్యోగాలకు తప్ప ప్రమోషనులకు అర్హతల పరీక్షలు నిర్వహించ నవసరంలేదు.

గ్రేడుల స్వరూపాలను, ప్రమోషనులను ఎక్కువ చేయడానికి మాత్రం సవరించనక్కరలేదు. రెండవతరగతి, మూడవతరగతి ఉద్యోగాలలో వున్న యువకులకు ఒకటవ, రెండవతరగతి ఉద్యోగాలలోకి పోటీ పరీక్షద్వారా వెళ్లగా వెళ్లడానికి అవకాశాలున్నప్పుడు పరిమితమైన ప్రత్యేక పోటీపరీక్ష జరిపి వారిని ప్రమోషు చేసేందుకు ఒకపద్ధతి వుండాలి.

ఒకఉద్యోగి ప్రవర్తన శక్తిసామర్థ్యాలను గురించి ఆయనపై ఉద్యోగి రహస్య నివేదికద్వారా తెలియజేసే ప్రస్తుత పద్ధతి యికముందుకూడ ఉండాలి. అయితే అట్టి రిపార్టు ప్రాసే ఉద్యోగిపైన వుండే ఉద్యోగి ఆ నివేదికలో పిల్లడిండబడిన అభిప్రాయాలు సరిగా వున్నాయి లేనిది తాను నిర్ణయించాలి. రహస్య నివేదికలు ప్రాసే అధికారులు అందుకు సంబంధించిన నియమ నిబంధనలను పాటించాలి.

విద్యా సహాయం

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ప్రయోజనం దృష్ట్యా కేంద్రలోని యితర ఉద్యోగుల ప్రయోజనం దృష్ట్యా కేంద్ర ఉద్యోగుల పిల్లలకు, ఒక బోధనా భాష, సరిపడేటంత బోధనా రుసుములుగల పాఠశాలలు పెంపొందించడానికి తగు ప్రోత్సాహం యివ్వాలి.

తక్కువ జీతాలు గల ఉద్యోగుల పిల్లలకు చవుకభోజన వసతి సౌకర్యాలతో వివిధ భాషా ప్రాంతాలలోనూ హాస్టళ్లను నిర్మించడానికి రైల్వే వారికి గల పథకాలూ, నెలకు 600 రూ. లలోపు జీతాలుగల ఉద్యోగులు తాము వున్నచోట్లసరైన పాఠశాలా సౌకర్యాలు లేని పక్షంలో తమ కష్టమైన బోర్డింగు పాఠశాలలకు తమ పిల్లలను పంపే విషయంలో చేసే విద్యా సహాయ సౌకర్యాలూ యితర కేంద్ర ప్రభుత్వ శాఖలలోని అదే జీతాలుగల ఉద్యోగులకు విస్తరింపజేయాలి.

యూనిఫారములు ఆరోగ్య రక్షణకు దుస్తులు

కొన్ని ప్రత్యేక రకాల విధులను నిర్వహించే వారికి యూనిఫారములు, ఆరోగ్య రక్షణకు ప్రత్యేక ఉడుపులు తదితర పరికరాలు అత్యావసరమనీ నగదు రూపంలో యిచ్చే ప్రత్యామ్నాయ ప్రతిఫలం కాదనీ గుర్తించాలి. నెలకు 160 రూ. ల ప్రాతిపదికి జీతం మించని వారికి మాత్రమే బట్టలు వుతికించుకు నేందుకు అలవెన్సు మంజూరు చేయాలి.

తాత్కాలిక ఉద్యోగులు,

తాత్కాలిక ఉద్యోగులు యింతఎక్కువమంది వుండడంలో ఎట్టిసబబూ కల్పించదు. అన్ని రకాల సిబ్బందీ రాష్ట్రంగా ఎంతమంది అవసరమో సత్వరమే నిర్ణయించాలి. ఇందుకుమితం రెండు అధికార సంఘాలను నెలకొల్పి యీ విషయంలోని ప్రభుత్వనిర్ణయాలను ఆరు నెలలు, ఒక సంవత్సరంలోగా అమలు జరిగేటట్లు చూడాలి.

శాశ్వత ప్రాతిపదికపైనగాని, అర్థశాశ్వత ప్రాతిపదికపైనగాని అవసరమయ్యే పర్కు మాపుకు సిబ్బందిని శాశ్వతం చేయాలి. లేదా కాస్ పర్మనెంటు ప్రతిపత్తి అయినా వారికి కల్పించాలి. వారివారి విభాగాలకు సంబంధించిన పూర్తి పనినితీసుకుంటున్నదన్న ఉద్దేశంతోనే తాత్కాలికేట్లు పెంపుడల, పని పరిస్థితుల మెరుగుదలను గురించి యీ సంఘం సిఫార్సుచేసింది.

బయట ఉద్యోగాల విషయంలో వేతనాలు, జీతాలు, పని పరిస్థితులను గురించీ, కేంద్ర ప్రభుత్వోద్యోగుల జీతాలు, పని పరిస్థితులను గురించిన సమాచారాన్ని క్రమబద్ధమైన పద్ధతిలో సేకరించడానికి త్వరలోనే ఒకప్రత్యేక యూనిటును నెలకొల్పాలి.

ఈ సంఘం చేసిన సిఫార్సుల ఫలితంగా జీతపు స్కేళ్లు, అలవెన్సుల సవరణ రీత్యా సాలీనా 40 కోట్ల రూ. లు అదనంగా ఖర్చు కొనవలసి వస్తుంది. జీతపు స్కేళ్లు, కరువు బత్తెముల సవరణవల్ల పై మొత్తంలో 22 కోట్లు ఖర్చు కొనవలసి వస్తుంది. కరువుబత్తెమును జీతంలో ఏకీపరచడంవల్ల పింఛనుల మొత్తం పెరుగుదల ద్వారానూ, యితర సిఫ

బొంబాయి సంఘటన:

చైనా అమెరికా ఉద్యోగులు దేశంవిడిచిపోకుండా ఏర్పాటు

లోక్‌సభలో నెహ్రూ ప్రకటన: ఇంతవరకూ ఎవరూ పోలీస్ ఫిర్యాదు చేయనేలేదని వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 30: బొంబాయిలోని కమ్యూనిస్టు చైనా, అమెరికా రాయబారి కార్యాలయాల ప్రతినిధులు—చైనాకు చెందిన చాంగ్ చెన్ యూ, అమెరికాకు చెందిన ఆర్మస్ట్రాంగ్‌లు—వారికి చెందిన సంఘటనను గురించి దర్యాప్తు జరిగేలోగా కేంద్ర ప్రభుత్వం అనుమతిలేకుండా భారతదేశంనుంచి వెళ్లిపోకుండా చూడాలని ఉభయదేశాల రాయబారులకు సలహా చెప్పినట్టు ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోకసభలో చెప్పారు.

పోలీసు సభ్యుడు (బిజ్ రాజ్ సింగ్ విరామ తీర్మానానికి శ్రీ నెహ్రూ సమాధానం చెబుతూ చైనా, అమెరికా రాయబారి కార్యాలయ ప్రతినిధులు భారతి విడిదాంగళాళ్ళు బయల్దేరవచ్చిన బొంబాయిలో జరిగిన సంఘటన నను గురించి తమ తమ వివరాలను చెప్పారన్నారు. ఇవి పరస్పరం విరుద్ధంగా వున్నాయి. వాస్తవికంగా జరిగిన పని ఏంచక, కేవలం కథగావున్నాయి. ఇలాంటివి జరగడంలో చాలా అసాధారణం అనికూడా ప్రధాని అన్నారు. చివరకు విరామ తీర్మానం త్రోసివేయబడింది.

రాయబారి కార్యాలయానికి, ప్రతినిధి కార్యాలయాలకు మధ్య మాటల్లో చాలా వ్యత్యాసంవుంది. వాని కీబ్బంది విషయం లో మామూలుగా ఉదారవైఖరి అవలంభించడమం జరుగుతున్నది. బొంబాయిలో జరిగిన సంఘటనలో ఒకటి పోలీసులకు సంబంధించినది. రెండవది అంతర్జాతీయ దౌత్య సంబంధాలకు సంబంధించినది కనుక కూడా శ్రీ నెహ్రూ అన్నారు. ఉభయులలో ఏ ఒక్కరైనా పోలీసు ఫిర్యాదు చేసివుంటే పోలీసులభ్యాతి ప్రధానమయ్యేది. దర్యాప్తు చేశేవారు. అయితే ఇంతవరకు చైనా, అమెరికా ప్రతినిధు లెవ్వరూ పోలీసు ఫిర్యాదు చేసులేకుండా విడిదాంగ కార్యాలయంలో ఫిర్యాదు చేశారనికూడా ప్రధాని వివరించారు.

ఇలాంటి సంఘటనలు మామూలు జరుగుతాయని, గత రెండు మూడునెలలుగా బొంబాయిలో జరిగిన ఈ అసాధారణ సంఘటనలను గురించి సభివారు తెలుసుకోవలసిన దేమిటో తనకు తెలియడం లేదనికూడా శ్రీ నెహ్రూ అన్నారు.

మందుల వ్యాపారికి జరిమానా

అమ్మకం పన్నులెక్కలు సరిగ్గా చూపించని నేరానికి

తెనాలి, నవంబరు 12: చెల్లించవలసిన అమ్మకం పన్ను మదింపు చెయ్యడానికి చేసిన వ్యాపారం ఎంతో సరిగ్గా తెలియజేయని నేరానికి శ్రీ వేలిపోలు సూర్యనారాయణ అనే మంగలిమాపు యజమానికి — వారాలు నేరాలకూ గాను, 400 జరిమానా విధిస్తూ తెనాలి అదనపు జిల్లా మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ పి. బుచ్చిరాజు ఈ నెల 6 వ తేదీన తీర్పు చెప్పగా, 1956-54 లో మొత్తం 68,786 8-0 వ్యాపారం చేశానట్లు ఈ ప్రతివాది చూపించాడు. కానీ, పన్ను విధించతగిన రు 30, 682-1-2 లెక్కలను ఆయన చూపించలేదని అతనివాది తేలినది. అమ్మకంపన్ను ఎగవేయటమే ఇట్లా లెక్కలు తప్పుగా చూపించడంలోని ఉద్దేశమని విజయవాడ ప్రత్యేక వాణిజ్య పన్నులశాఖ ఉద్యోగి నేరం ఆరోపించారు, ఉద్యోగి ఎగుట ప్రతినిధి హాజరైనాడు. అభియోగం వివరాలను ఆయనకు చెప్పాగు. నేరం చేసినట్లయితే ప్రతివాది అంగీకరించాడు కానీ, చట్టం ప్రకారం దర్యా ఎందుకు తీసుకోరాదో చెప్పలేక పోయాడు. చానిమీదట ఈ అభియోగం దాఖలయినది. కాలయస పద్దులను సరిగ్గా చూపించని నేరానికి ఒక్కొక్క పద్దుకు 100 లచొప్పున తెనాలి అదనపు జిల్లా మేజిస్ట్రేట్ జరిమానా విధించారు. ప్రతివాది తరుపున ప్లీడరులు ఎస్. వీరయ్యశాస్త్రి, పి. కోటేశ్వరరావు గారలు వాదించారు. (స్వ. వి.)

మళ్లీ లోహియా అరెస్టు

నిషిద్ధ ప్రాంతాలలో ప్రవేశానికి ప్రయత్నం

పిల్లూంగీ, నవంబరు 28: ఈశాన్య సరిహద్దు ఏజన్సీ ప్రాంతంలో పనిపూని కపి కేంద్రంనుంచి సోషలిస్టు నాయకుడు శ్రీ రామమనోహర లోహియాను నిన్న అరెస్టుచేసి నేడు విడిచిపెట్టారు. లోహిత్ డివిజన్‌లో కొన్ని పుణ్యస్థలాలు మాత్రమే చూడటానికిచ్చిన అనుమతిని పాటించక, తనను ఇవ్వడం వచ్చినట్టు అన్నిచోట్లా తిరగనివ్వాలని చెపుతూ కొన్ని నిషిద్ధప్రదేశాలలో ప్రవేశించినందు వలన లోహియాను అరెస్టుచేశామని అధికారులన్నారు.

ఆయనను, అస్సాం పోలీసు కమిషనరు కార్యదర్శి శ్రీ టి. గగయోని తీసుకొచ్చి డిబ్రుగఢ్ జైలు గత రాత్రి విడిచిపెట్టారు.

ఛందస్సులేని కళ: కాటూరి వీమర్శ

రామసోమయాజులు షష్టిపూర్తి సభలో ప్రముఖులగోష్ఠి

చోడవరం, నవంబరు 23: ఛందస్సు లేనిదే కళ పోషించబడదు. రంజనీయమూ కాదు. లోకానుభవం, వ్యాయామములు, కలిగిస్తేనే కళ. నిర్గుణ తత్త్వోపాసకులకు కళ ముఖ్యం కాదు" అని శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు 18 తేదీ సాయంత్రం ఇక్కడ జరిగిన ఒకసభ కధ్యక్షతవహిస్తూ చెప్పారు.

శ్రీ భీమిడిపాటి రామసోమయాజులు షష్టిపూర్తి ఉత్సవ సందర్భంలో 18, 19, 20, తేదీలలో సభలు జరిగాయి.

ఉదయం వేదశాస్త్ర పండితులచే వేదోక్తంగా షష్టిపూర్తి కార్యక్రమం జరిగింది. మధ్యాహ్నం శ్రీ శివశంకరస్వామిగారు చిత్రకళా ప్రదర్శనం ఆవిష్కరించారు. సుమారు 100 చిత్రాలు ఉన్నాయి.

సాయంత్రం ఊరేగింపు తరువాత సభ జరిగింది. శ్రీ కంచెర్ల రామేశం స్వాగతమిచ్చారు. సభాధ్యక్షులు శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ ఇలా అన్నారు.

"సకలవిద్యలు, కళలు, ఈశ్వర స్వరూపాన్ని తెలియజేసే సాధనాలు, పంచభూతాలకు పన్నిహితి సంబంధం వున్నది. శిల్పం భూతిత్వాన్నికి సంబంధించినదై, భాగవానుని స్థూలరూపం చూపుతుంది. చిత్రలేఖనం అధికమగు భావస్ఫురణకవకాశమిచ్చే కళ. ఆకాశతత్త్వానికు శబ్దమునలన కలిగిన వేదములు, శాస్త్రాలు మొదలైనవి భావవ్యక్తీకరణకు అవకాశ మిస్తాయి. కవిత్వం ఈ తెగలోనిది. సంగీతం ఈకళలన్నిట్లోనూ భగవంతుని దర్శించేందుకు పన్నిహితమైనది. కవిత్వం, గానం, శ్రావ్యం గాను, సరళంగాను, ఉంటేనానిరంజకం కాకపోవడం. అలాగే ఆకర్షణీయంగాని చిత్రాలు ప్రజా హృదయాలు అందుకోలేవు."

శ్రీయుతులు ఆకుండి వెంకటలక్ష్మీశాస్త్రి, వేగుల సత్యనారాయణశాస్త్రి వెలువలి వీరరాఘవస్వామి, బరుకు వెంకటేశ్వర్లు, కొత్తిభోట్ల కృష్ణమూర్తి, పనిబట్ల వెంకటరంగారావు, విశ్వనాథ నగేశం హంస ప్రభృతులు గద్యపద్య రూపాలలో శ్రీ సోమయాజులను ఆశీర్వదించి, అభినందించారు, శ్రీమతి వెలువలి రాజాబాయి ఉత్కళాంధ్ర మహిళా సమితి తరపున సన్మానపత్రం చదివారు. శ్రీ కల్లూరి సూర్యనారాయణ ఆంగ్లంలో ప్రసంగిస్తూ తమ అభినందనలు తెలిపారు. శ్రీ వేంకటశాస్త్రి తమ "హితోపదేశ కావ్యం కృతి సమర్పణ చేశారు. శ్రీ శివశంకరశాస్త్రి శ్రీరామ సోమయాజులు గారికి షష్టిపూర్తి సమయంలో కళవిశేషరీతి గౌరవం ప్రసాదించారు.

శ్రీ డి. మీనాక్ష్యశాస్త్రి వందన మర్పించారు.

రెండవరోజున శ్రీ కప్పగంతుల లక్ష్మీకాంతశాస్త్రి, శ్రీ పేడూరి అప్పన్నశాస్త్రి పేదాశిష్యులు పలికి ఉపన్యసించారు. బరంపురం ఆంధ్రభాషా నిలయ వర్ధనీ సమాజం తరపున శ్రీ వెలువలి వీరరాఘవస్వామి స్వాగతి పత్రం చదివారు. విజయనగరం వేద విజ్ఞాన పరిషత్తు తరపున శ్రీ పంతి రామబ్రహ్మశాస్త్రి ఆదిగు శాలువ సమర్పించారు. కొమరాడి పరిషత్తు తరపున శ్రీ పంతులు లక్ష్మీనారాయణ శాస్త్రి స్వాగతి పత్రం చదివారు. శ్రీ మ మా. విశాఖ రచయితల అభినందనం జేశారు. శ్రీ శివశంకరస్వామి కావ్య పఠనం గావించారు. శ్రీ ఉపంత్ల రంగారావు చిత్రకళపై ఉపన్యసించారు. శ్రీ విశ్వనాథ నరసింహం తిమరదనలు చదివారు.

మూడవరోజు శ్రీ శివశంకరశాస్త్రి అధ్యక్షతన సభ ప్రారంభమైంది. శ్రీ పంతుల లక్ష్మీనారాయణశాస్త్రి, విశ్వనాథ సత్యనారాయణ, అవధానంతుల చిరంజీవిశాస్త్రి, కొత్తిభోట్ల కృష్ణమూర్తి గారలు కావ్యపఠనం గావించారు.

సాయంత్రం శ్రీ వేగుల సత్యనారాయణశాస్త్రి అధ్యక్షతన సభ జరిగింది. చోడవరం రోటరీ క్లబ్, గౌరీశ్వర దివ్యజ్ఞాన సమాజం, పత్రికలు చదివి సండిపళ్ళెములు, గిన్నెలు కానుకలు సమర్పించారు. శ్రీ గోరాశాస్త్రి, శ్రీ సోమసుందరం, శ్రీమతి పి. శ్రీదేవి ప్రసంగించారు.

శ్రీ మీనాక్ష్యశాస్త్రి వందన మర్పించారు.

బిటన్ విడిదాంగళాళు పార్లమెంటరీ అండర్ సెక్రెటరీ మార్క్విస్ ఆఫ్ లాండ్స్‌డౌన్ 24-వ తేదీన న్యూఢిల్లీలో ఉప రాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్‌ను సందర్శించారు.

చైనా దురాక్రమణ ప్రమాదాలు

మలయా ఆందోళన

కోలాలంపూర్, నవంబరు 30: మలయా విదేశాంగ మంత్రి డాక్టర్ ఇస్మాయిల్ బిన్ దాతో అబ్దుల్ రహమాన్ నిన్నను ఇక్కడ మాట్లాడుతూ టిబెట్‌లో కమ్యూనిస్టు దురాక్రమణనుఅరికట్టనప్పుడు, అందుకు గురికాగల ఇతర దేశాలలో మలయా మొదటిదిగా వుండగలదన్నారు.

40 మంది రాజకీయ నాయకులు హాజరైన, టిబెట్ సలహా సంఘం ఏర్పాటుకు ఉద్దేశించిన సమావేశంలో డాక్టర్ ఇస్మాయిల్ ప్రసంగిస్తూ టిబెట్ సమస్య రాజకీయం కాక మానవతకు సంబంధించిన సమస్యగా వుండన్నారు. మలయా తన నమ్మకాల ప్రకారం వ్యవహరించి తీరాలన్నారు.

రాజానగరం ప్రాంత పంచాయతీ సమితి

విద్యామంత్రిచే ప్రారంభోత్సవం

రాజమండ్రి, నవంబరు 17:— గ్రామాలను బాగు చేసుకోవాలనుకు నేవారికి ప్రభుత్వ సహకారం, సలహా వెంటనే లభించేటు చెయ్యడమే పంచాయతీ సమితుల యేర్పాటులోని ఉద్దేశమని ఇక్కడికి 10 మైళ్లలో ఉన్న రాజానగరం పంచాయతీ సమితికి ప్రారంభోత్సవం చేస్తూ విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు మొన్న అన్నారు. సభకు శ్రీ మారిన వరప్రసన్న అధ్యక్షతవహించారు.

పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కడ్డి ముత్యాలరావు, జిల్లా ప్రణాళికల శాఖాధికారి శ్రీ బి. కృష్ణమూర్తి, సబ్‌కలెక్టరు శ్రీ కె. వి. పట్టాభిరామన్, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎమ్. గోపాలస్వామి. జిల్లా నేషనల్ సేవింగ్స్ పథకం వ్యవహారం, శ్రీ ఎమ్. రఘురామారావు, సహకారశాఖ రిజిస్ట్రారు శ్రీ వి. సత్యనారాయణచౌదరి, శ్రీయుతులు కొండ్రువీరన్న, తన్నీరు బుల్లయ్య, ఉడితా శేషగిరిరావు తదితర అధికారులూ అనధికారులూ సభలో పాల్గొన్నారు.

పంచాయతీ సమితులూ, జిల్లా పరిషత్తులద్వారా పరిపాలనా నిర్వహణా బాధ్యతి ప్రజల చేతులలోకి మారుతోందని ప్రారంభోపన్యాసంలో విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు వివరించారు.

పంచాయతీ సమితులు వ్యవసాయాన్ని అభివృద్ధిచేసి కరువు కాటకాలను నివారించాలని సభాధ్యక్షుడు అన్నారు.

పంచాయతీలకూ, పంచాయతీ సమితులకూ స్థిరత్వం ఉండేటట్లు ప్రభుత్వం చూడాలని పంచాయతీ సమితి అధ్యక్షుడు అన్నారు.

రాజానగరంలోని మాధ్యమిక పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్చించవలసినదిగా కోరుతూ పోరూరు తిరుపున ఒక పత్రాన్ని మంత్రికి సమర్పించారు.

విశాఖపట్టణంలో రెడ్‌క్రాస్ ఉత్సవం

విశాఖపట్టణం, నవంబరు 17: విశాఖపట్టణం రెడ్‌క్రాస్ సంఘం ఆధ్వర్యాన సత్కారోత్సవం నిన్న జరిగింది. డాక్టరు గోవిందరెడ్డి, శ్రీమతి వి. రాజేశ్వరమ్మలి ప్రసంగించారు. రెడ్‌క్రాస్ సంఘం గౌరవకార్యదర్శి శ్రీమతి కమలాలక్ష్మణ్ వార్షికనివేదిక చదివి బిరుదులు ఇవ్వవలసినదిగా దాతలకు విజ్ఞప్తి చేశారు.

జిల్లా రెడ్‌క్రాస్ సంఘ కార్యదర్శిగా శ్రీమతి కమలాలక్ష్మణ్ కృషిని జిల్లాకలెక్టరు శ్రీ వి. జి. నాయుడు ప్రశంసించారు. రెడ్‌క్రాస్ సంఘం ఆధ్వర్యాన పెదవాలేరులో యేర్పాటు చేయబోయే ప్రసూతి శిశు సంరక్షణ కేంద్రం భవన నిర్మాణానికి అతిథి పాడగులూ, బుర్రా సాయిగులూ కలిసి 400 కలల స్థలం విరాళంగా ఇచ్చారు. జిల్లాకలెక్టరు ప్రకటించారు.

1962 కల్లా సహకార చక్కెర ఫ్యాక్టరీలలో ఉత్పత్తి మొదలు

మరో నాలుగు ఫ్యాక్టరీలకు అనుమతి ఇప్పించాలని కేంద్రంపై వత్తిడి

హైదరాబాద్, నవంబరు 30:— రాష్ట్రంలో సహకార పద్ధతిని నిర్వహిస్తున్న నాలుగు పంచదార ఫ్యాక్టరీలలో ఆముదాలవలస, చోడవరం ఫ్యాక్టరీలలో ఉత్పత్తి 1960-61 తిరుగుడునుండి, పాలకొల్లు చిత్తూరు ఫ్యాక్టరీలలో ఉత్పత్తి 1961-62 తిరుగుడునుండి ప్రారంభమవుతుంది.

ఈ నాలుగు ఫ్యాక్టరీలు యంత్రపరికరాలకోసం పన్నెండు లక్షలు కుదుర్చుకున్నాయి. చోడవరం ఫ్యాక్టరీకి అర్థికపెట్టుబడి పన్నెండు అప్పుకూడా మంజూరు చేశారు. ప్రతి ఫ్యాక్టరీ ఉత్పత్తిదారు నుండి 8 మొదలు 10 లక్షల రూపాయల వరకు వసూలు చేసివున్నారు.

ప్రభుత్వంనుంచి వాటా ధనంక్రింద ఆముదాలవలస, చోడవరం ఫ్యాక్టరీకు రూ॥ 15 లక్షలు, చిత్తూరు ఫ్యాక్టరీకు 12 లక్షలు, పాలకొల్లు ఫ్యాక్టరీకు రూ॥ 9 లక్షలు ఇచ్చారు.

ఈ సంఘాలు వాటాధనం క్రింద అదనముగా రు 20 లక్షలు ఇప్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

మొదటిజట్టు ఫ్యాక్టరీలకు స్థలనిర్ణయం జరిగింది. 1960 మార్చివాటికి యంత్రపరికరాలు కూడా చేరనున్నవి. ఒక్కొక్క ఫ్యాక్టరీకు రు 54 లక్షల విలువగల యంత్రపరికరాలు కొనవలసి వుంటుంది. ఇందులో 20 లక్షల విలువగల యంత్రాలను విదేశాలనుండి తెప్పిస్తారు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో మరో నాలుగు ఫ్యాక్టరీలకు అనుమతి ఇప్పించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రాన్ని వత్తిడి చేస్తున్నది. నవంబరు 17 న న్యూఢిల్లీలో కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ యం. యం. షా అధ్యక్షతన జరిగిన సమావేశంలో కళింగపట్నం పంచదార ఫ్యాక్టరీ పరిస్థితిగతులు గూర్చి చర్చించారు. డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ కె. రామకృష్ణయ్య నాయకత్వమున అధికారప్రతినిధి బృందం ఆంధ్రప్రదేశ్ తరపున ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కొత్తగా 8 అనాథ శరణాలయాలు

రు 2 లక్షల 89 వేలు మంజూరు

హైదరాబాద్, నవంబరు 30:— రాష్ట్రప్రభుత్వం కొత్తగా 8 అనాథ శరణాలయాలను ప్రారంభించదలచారు. దీనికి సికింద్రాబాద్ పరంగల్లు, మహబూబ్‌నగర్, నల్గొండ, అనంతపురం, గుంటూరు, రాజమండ్రి, శ్రీకాకుళములలో ఏర్పాటు చేస్తారు. ఇదిగాక హైదరాబాద్ నిరణాయంలో అనాథశాలను 30 నుంచి 50 కి పెంచుతారు. ఇందుకు గా 2 లక్షల 89 వేలు ఖర్చు అందవలసివస్తుంది.

విజయవాడ, ఏలూరు, విశాఖపట్నం తిరుపతి, నెల్లూరు, పరంగల్లు, మంచిర్యాల, సికింద్రాబాద్‌లలో భిక్షుగృహాల ఏర్పాటు మరో ఇంతమొత్తం ఏర్పాటుచేశారు.

అగ్నిమాపక దళాలకు ఒకే టెలిఫోన్ నంబరు

కేంద్రప్రభుత్వం ఆలోచన

హైదరాబాద్, నవంబరు 30:— వివిధ రాష్ట్రాలలోని అగ్నిమాపక దళాలకు ఒకే టెలిఫోను నంబరు ఇచ్చే విషయాన్ని కేంద్రప్రభుత్వం వారు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రస్తుతము వివిధ రాష్ట్రాలలోనే గాక ఒకరాష్ట్రంలో అగ్నిమాపక దళమునకు వివిధనంబర్లు వుంటున్నాయి. ఈ విషయాన్ని తెంతి తిపాలాశాఖవారి సూచనలో వున్నట్లు అగ్నిరాష్ట్రాలలోని అగ్నిమాపక దళాలకు నంబరు '101' గాని '102' ను గాని కేటాయించవచ్చునుకుంటున్నారు.

సోమేశ్వరం విద్యుత్ పథకం

కడెంనదిపై నిర్మించే యత్నం

6500 ఎకరాల సాగుకు వీలు

అదిలాబాద్, నవంబరు 29: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ కె. వి. నరసింగరావు గురువారం నాడు ప్రత్యేక ప్రధాన ఇంజనీరు శ్రీ యల్. వెంకటకృష్ణయ్యర్‌తో కలిసి సోమేశ్వరం జలపాతమును చూచి వచ్చారు.

విద్యుచ్ఛక్తి పుట్టిత్తి చేసే నిమిత్తం ఇక్కడ రెండు డాములను నిర్మించదలచారు. ఒక డామును సోమేశ్వరం పాతిమునకు ఎగువన కడెంనదిమీద, మరొక డామును కడెం ఉపనది గుండెవాగు సంగమంకు ఎగువన నేరడిగూడెం గ్రామానికి 4 మైళ్ళ దూరంలో వుంటుంది.

రు 120 లక్షలు ఖర్చు అయ్యే ఈ ప్రాజెక్టుకు "సోమేశ్వరం ప్రాజెక్టు" అని పేరు పెడితారని పబ్లిక్ వర్క్సు మంత్రి తెలియజేశారు.

ఈ ప్రాజెక్టువలన 8380 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి లభించడమేగాక 6500 ఎకరాలకు నీటిపారుదలసౌకర్యాలు ఏర్పడుతాయి. ఇక్కడ పుట్టిత్తిఅయ్యే విద్యుచ్ఛక్తిని నిర్మల్, బోత్, ఉట్నూరు, అదిలాబాద్, కోరాజ్ నగర్ లకు పరిధరా చేయవచ్చు. ఇదిగాక ఈ ప్రాజెక్టు నిర్మాణంవలన కడెం రిజర్వాయరుకు వరద ప్రమాదంకూడా తగ్గుతుంది.

మంత్రిగారు "పాచిరా" జలపాతాన్ని కూడా చూచి వచ్చారు.

దక్షిణ భారత సినీ టెక్నీషియనుల సంఘం

మదరాసు, నవంబరు 28: సినీ టెక్నీషియనుల సంఘం సర్వసభ్యులు గత ఆదివారంరోజు సూడియోలో సమావేశమై ఈక్రిందివారిని 1959-60 సంవత్సరానికి కార్యనిర్వాహకులుగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ ఎం. లింగమూర్తి, ఉపాధ్యక్షుడు: శ్రీ ఎస్. కృష్ణస్వామి, శ్రీ ఇంటూరి వెంకటేశ్వరరావు, కోశాధికారి: శ్రీ సి. వి. కృష్ణన్, గౌరవ కార్యదర్శులు: శ్రీరంజనీ కాంత్, శ్రీ సి. పి. జంబులింగం, కార్యవర్గం: శ్రీ యు తులు. ఎ. కృష్ణన్, జి. యస్. బింగుమాధవన్ జి. ఎస్. నారాయణరావు, కె. బి. రంగనాథన్, యం. ఇ. వాగరాజన్, ఎస్. వి. ఎస్. రామారావు, టి. జానకిరాం.

బస్సుమార్గాలు

కేంద్రప్రభుత్వ విధానం

పాట్నా, నవంబరు 22: ప్రైవేట్ రోడ్డు రవాణాసంస్థలు చక్కగా పని చేయలేకపోతున్న మార్గాలను మాత్రమే జాతీయం చెయ్యటం కేంద్రప్రభుత్వ విధానమని రవాణాశాఖ సహాయమంత్రి శ్రీ రాజ్ బహదూరీ నేడు ఇక్కడ తెల్పారు.

బీహార్ వాణిజ్య సంఘాన్ని ఉద్దేశించి మాటాడుతూ, దేశంలో రోడ్డు రవాణా పద్ధతులను అభివృద్ధిపరచవలసిన అవసరం ఎంతో ఎక్కువగా ఉన్నందున, వ్యాపారస్థులు ఈ సందర్భంలో భయసందేహాలకు లోనుకావలసిన పనిలేదని అయన చెప్పారు.

ప్రాగాటూల్సు కార్మికుల అరెస్టు

హైదరాబాద్, నవంబరు 29 — పోటీ కార్మిక సంఘాల మధ్య ఘర్షణల ఫలితముగా నగర పోలీసులు ప్రాగాటూల్సు కార్పొరేషన్ తాలూకు ముగ్గురు పనివారిని అరెస్టు చేశారు.

అదనపు కంట్రోలుబిల్లు అధికారాలు

సివిల్ కోర్టులకే ఇవ్వాలని విజ్ఞప్తి

బాపట్ల, నవంబరు 27: భవనాల అద్దెకంట్రోలు వ్యవహారాలలో పౌరుల హక్కులకు సంబంధించిన వివాదాంశాలు అంటే కనుక ఈ బిల్లుకు సంబంధించిన వివాదాలను విచారించే అధికారం జిల్లా మున్సిఫ్‌లకు లేదా మున్సిఫ్ మేజిస్ట్రేట్లకే ఇవ్వాలనీ, పౌర వ్యాజ్యచట్టంలో కక్షిదారులకు కలిగిన హక్కులను రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లకు ఈ అధికారాలు ఇవ్వడం న్యాయంకాదనీ బాపట్ల న్యాయవాదులసంఘ సర్వసభ్యసమావేశం సూచించింది. శ్రీ కె. సీతారామయ్య అధ్యక్షత వహించారు.

పైన వివరించిన దావాల తీర్పులపై అప్పీళ్ళ విచారణాధికారం సబ్‌జడ్జీలకూ, ఆ తీర్పులపై అప్పీళ్ళ విచారణాధికారం హైకోర్టుకూ ఇవ్వాలిగానీ, రివిజన్ పిటిషన్లు వ్యాజ్యాలకు సంబంధించిన ఆంధ్ర కౌలుదార్ల చట్టం, ఇనాముల రద్దుచట్టం వ్యాజ్యాలను విచారించే అధికారంకూడా సివిల్ కోర్టులకే ఇవ్వవలసినదిగా విజ్ఞప్తిచేశారు. స్వ. వి.

శ్రీ యం. నరసింగరావు పర్యటన

హైదరాబాద్, నవంబరు 29:— ఆంతరంగికశాఖామంత్రి శ్రీ యం. నరసింగరావు డిసెంబరు 3 తేదీన నాగార్జునసాగర్‌కు వెడతారు. అక్కడినుండి చెల్లంకొండ (పత్తెనపల్లి తాలూకా) వెళ్ళి 5 వ తేదీన తిరిగివస్తారు.

శ్రీ కొత్త రఘురామయ్య రాక

మద్రాస్ నవంబరు 30: కేంద్రరక్షణ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఇవాళ మధ్యాహ్నం ఢిల్లీనుండి విమానంలో ఇక్కడికి వచ్చారు.

మీ పిల్లలు బలముగా నుండుటకు తియ్యనిటానిక్

జిప్లా

బాలామృతం మరియు గ్రైప్ వాటర్

'కోలినోస్ ప్లాన్' మీ పళ్లను అత్యారోగ్యవంతముగా నుంచునని దంతవైద్యులు ఒప్పుకొనుచున్నారు

ఇది కొత్తది! ఇది చాలా మంచిది! ఎందుచేతననగా కోలినోస్ సూపర్‌వైట్ డెంటల్ క్రీమ్‌యొక్క అధిక నురుగులోగల మామూలు రెండింటి బదులు 3 మూడు శుభ్రపరచే పదార్థములు వున్నవి. వల్లను ఈ అదనపు శుభ్రపరచే పదార్థములతో తోమటవల్ల తొట్టెలలో అతుక్కొనియుండు ఆహార పదార్థములు గుణవంతముగా తొలగించ బడును—మరియు పళ్లు సహజమైన అతి తెల్లగాను, మిక్కిలి మెరుపుగాను వుండును. ఇంకో టూత్ పేస్టున్ను మీకు ఇంత కంటె ఎక్కువ గుణమివ్వదు.

ఎందుచేతననగా

కొత్త కోలినోస్ సూపర్ వైట్ డెంటల్ క్రీమ్ పళ్లను చాలా బాగుగా కాపాడును

ఇది "కోలినోస్ ప్లాన్"

1. కోలినోస్ సూపర్‌వైట్ డెంటల్ క్రీమ్ అర అంగుళం మాత్రమే తడి టూత్ బ్రష్ మీద వేసి ఉపయోగించండి.
2. మీ పళ్లను రెండు నిమిషములు ఉదయమున మరియు రాత్రి తోముకోండి. అన్ని వైపుగల పళ్లమీదను బాగుగా తోమవలసి దూరిగా చూచుకోండి.
3. తొట్టెలను గలిగిలిచి ముఖ్యకారణమైన అతుక్కొనియుండు ఆహార పదార్థములను తొలగించుటకు రాత్రిపేళ్ల శుభ్రపరచుట చాలా ముఖ్యము.
4. సామాన్య పరిశీలన కోసం కనీసం పాలుకు, రెండు సార్లు మీ దంత వైద్యుని వద్దకు వెళ్లండి.

Kolynos SUPER WHITE

3 శుభ్రపరచే పదార్థములను అంతేగాక అధిక నురుగును గలిగియున్నట్టిది.

Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.

T 28-TEL

వాణ్యమైనవి కొంటే లాభస్తుంది——

ఫిలిప్స్ బల్బులను కొంటే రెండువిధాల లాభిస్తుంది

విమర్శన

* మన్నిక—ఒక ఫిలిప్స్ బల్బు రెండుమూడు ఇతర వాటికంటే మించి మన్నుతుంది.
* డబ్బు మిగుల్తుంది: ఫ్లోరెసెంటు లాంపు చాల తక్కువ కరెంటుతో పూర్తి వెలుగును యిచ్చేలా చేస్తుంది.
* లాంపుకు 40 వాట్లు గ్యారంటిగా అందేలా చేస్తుంది.
* ఫ్లోరెసెంటు లాంపు ఎక్కువకాలం నమ్మకంగా పని చేసేలా తోడ్పడుతుంది.
* పనిచేస్తున్నప్పుడు చప్పుడుగాక పోవడం మరో విశేషం.

బల్బుల వల్ల యింకా కలిగేలాభాలను తెలుసుకోడానికి మీదరి అనుమతిబడసిన ఫిలిప్స్ లైటు డీలరును ఉచిత పోల్డరును ఇమ్మని అడగండి.

ఏ లోపాలులేని బల్బుల్ లంటె ఫిలిప్స్ అని తెలుసుకొండి

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

PHILIPS

P 3659

ఫిలిప్స్ ఆథరైజ్డు డీలర్సు:

మోడరన్ ఆటో స్టోర్సు విజయవాడ-1.

గంటల పంచాంగం

వికారినామ సం॥ మార్గశిర శు॥ ద్వితీయ
1959 సం॥ డిసెంబరు 2 బుధవారం
బు॥ ద్వితీయ 6-34 తృతీయ రా 8 7
మూల 12-10 వర్జ్యం 10-46 12-10 కు.
చతుర్థి డిసెంబరు 8 గురువారం
సు చతుర్థి 24-11 పూసా 9 35
వర్జ్యం 16-55 ల 18-28 కు.

ఆంధ్రపత్రిక

ఒకరేయని యుండంబని
పరపర తుష్ప్రతిమము తన మనంబని కగు ఆ
పొరుతుక పని పేరుకనిని
కరాతుమము కరమదర పతమల కెల్లన్
(మహాలారకము

వికారినామ సం॥ మార్గశిర శు॥ ద్వితీయ
బుధవారం

కేంద్రోద్యోగులకు వేతన సౌకర్యాలు

1957 ఆగస్టులో శ్రీ టి. టి. కృష్ణమాచారి ఆర్థికమంత్రిగా వుండగా ఏర్పడిన కేంద్రోద్యోగుల వేతన సంఘం నివేదిక ప్రకటితమైంది; దానిపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు కూడా వెలువడినవి.

వేతన సంఘం సిఫార్సులను అధికార పత్రంలో పేర్కొనడం జరిగింది. అందులో కొన్నిటిని ప్రభుత్వం ఏవిధమైన మార్పులు లేకుండా ఆమోదించింది; మరికొన్నిటిని కొద్ది మార్పులతో ఆమోదించింది; ఇంకా కొన్నిటి విషయం కేంద్ర ప్రభుత్వ ఆలోచనలో వున్నది.

ఈ ఆలోచనలో వున్న సిఫార్సులలో గుమాస్తాల మొదలు పై ఉద్యోగుల వరకు వేతన సంఘం నిర్ణయించిన స్కేళ్ల సంగతి కూడా వున్నందువల్ల ప్రభుత్వం ఇప్పుడు ప్రకటించిన నిర్ణయాలు అసంపూర్ణమైనవై అధికసంఖ్యాకులయిన ఉద్యోగులను కొంతవరకు అస్థిమిత మనస్కులుగా చేయడానికి కారణమవుతున్నవి. కేంద్ర ఉద్యోగుల విషయమై వేతనసంఘం చేసిన సిఫార్సులు ఆయా ఉద్యోగి సంఘాలు కోరినంతగా లేనిమాట వాస్తవం. ఇంతేగాక, ప్రస్తుతం వారికి లభిస్తున్న కనీస వేతనాల కన్నాకూడ కొంత తగ్గివున్నవి. ఈ విధంగా వున్న కారణం చేతనే ప్రభుత్వం ఈ సిఫార్సులను ఇంకా పరిశీలన చేయవలసిన అవసరం కల్గినట్లు భావించవలసివస్తున్నది. ముఖ్యంగా లోయర్ డివిజన్, అప్పర్ డివిజన్ గుమాస్తాల విషయంలో వేతనసంఘం తగినంతగా న్యాయం చేకూర్చలేకపోయిందేమోనని భావించవలసివస్తున్నది.

పోతే కేంద్రప్రభుత్వ ఉద్యోగులలో అట్టడుగు స్థాయినవున్న ఉద్యోగికి కూడ కడుపుభత్యంతోసహా 80 రూపాయలు ముట్టాలని వేతన సంఘం చేసిన సిఫార్సును కేంద్రం ఆమోదించడం సమంజసమైన విషయం. ప్రస్తుతం దేశంలో చెల్లుబడి అవుతున్న ధరల ప్రకారం ఈ 80 రూపాయల కనీస వేతనం (ఇందులో 70 రూపాయలు జీతం; రు 10 లు భత్యం) ఒక కుటుంబానికి సరిపోతుందని ఎవ్వరూ చెప్పలేరు; కాని దేశంలో ఇతర పరిశ్రమలలో పనిచేస్తున్నవారికి లభిస్తున్న కనీస వేతనంతో పోల్చి చూస్తే మాత్రం ఇది సబబుగానే కనిపిస్తుంది. పైగా పరిశ్రమలలో పనిచేసేవారు గురి కావలసిన అపాయాలు, మొదలైన పరిస్థితులు ప్రభుత్వ కార్యాలయాలలో వుండవని గమనిస్తే రు 80 లు ఇవ్వాలనే నిర్ణయం ప్రస్తుత దేశ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఉదారంగానే జరిగినట్లు అంగీకరించవలసివుంటుంది.

అదే విధంగా కరువుభత్యం కలిపివేసినా 300 రూపాయల దాకా మాత్రం జీతం తెచ్చుకుంటున్నవారికి 10 చొప్పున, 20 చొప్పున కరువుభత్యం ఇస్తాం చాలన్న నిర్ణయం కూడా యోగ్యంగా వున్నదనే అంగీకరించాలి. అయితే ప్రావిడెంటు ఫండు విషయంలో చేసిన నిర్ణయంవల్ల, తక్కువ జీతగాళ్ళకుకూడా 100 కి 6 రూపాయల చొప్పున కోతవచ్చి చేతికి వచ్చే జీతం తక్కువగా వుంటుంది. డబ్బు దాచుకోవడం దృష్ట్యా చూస్తే ఇది ఒకవిధంగా మంచిదే అయినా ప్రస్తుతానికి అంత మేరకు ఉద్యోగులు బాధపడవలసివస్తుందే మో.

ఉద్యోగ విరమణకాలం విషయంలో కేంద్రప్రభుత్వం వేతన సంఘం సూచించిన వయఃప్రమాణాన్ని ఆమోదించలేదు. వారు 58 యేళ్లు నిర్ణయించాలని కోరగా ప్రభుత్వం ఇప్పుడున్న 55 ఏళ్లు స్థిరం చేసింది. ఇందుకుగాను ఆర్థికమంత్రి కొన్ని ఉపపత్తులను చూపించారు. కాని అంత అనహేతుకమైనవి కావేమోననిపిస్తుంది దేశంలో సగటు ఆయుఃప్రమాణం దాదాపు 26 సంవత్సరాలు వుండగా ఉద్యోగవయఃప్రమాణంనిర్ణయించారు. ఇప్పుడు ప్రజల ఆరోగ్యంబాగుపడడంవల్ల, దేశం అభివృద్ధి చెందుతున్నందువల్ల, సగటు వయఃప్రమాణం పెరిగింది. ఇంకా పెరిగే సూచనలున్నవి. అందుచేత ఉద్యోగ కాలపరిమితిని కూడా ఆదామాషాలో పెంచితేనే బాగుండేది. ఈ విధంగా చూస్తే 58 ఏళ్ళ పరిమితి ఎంతో ఉచితమేననిపిస్తుంది. పైగా అభివృద్ధి చెందుతున్న దేశంలో ఉద్యోగావకాశాలు పెరుగుతూ వుండకతప్పదు. కనుక ఆ అవకాశాలు లభించవన్న కారణాన్ని ఇక్కడ చూపించడం అంత హేతుబద్ధంగా కనిపించదు.

అట్టడుగు ప్రభుత్వోద్యోగులకు, పెద్ద ఉద్యోగులకు జీతాలు ఏదామాషాలో వుండలనే విషయంమీద వేతనసంఘం చేసిన సిఫార్సులను ప్రభుత్వం అతిజాగ్రత్తగా పరిశీలించినమీదటనే ఒక్క నిర్ణయానికి రావలసివుంటుంది. ఈ తేడా మన దేశంలో ఎంతో ఎక్కువగా వుంటున్నది. వేతనసంఘంవారు, ఇతర దేశాలలో ఇది ఏవిధంగా వున్నదో పరిశీలించి కూడ (అమెరికాలో 1:5; బ్రిటన్‌లో 1:15; జపానులో 1:3.7) 1 26 దామాషాలో వుండటం సబబేనన్న నిర్ణయానికి ఏ విధంగా వచ్చారో బోధపడదు. 1930 లో లార్డ్ ఇర్విన్ కు వ్రాసిన ఉత్తరంలో గాంధిజీ ఈ దామాషా విషయమై వివరించి వుండడమేగాక ఈ విధానం వల్ల దేశానికి, ప్రజలకు జరుగుతున్న అపకారం విషయం కూడా స్పష్టంగా వివరించి వున్నారు. అంతేగాక రైతులకు నెల 1 కి 300 రూపాయలు మాత్రమే చాలునని భూమి సంస్కరణలను అమలు జరపడానికి ప్రయత్నాలు సాగుతున్న ఈ సందర్భంలో కొంతమందికి ఉద్యోగులకు నెలకు రెండుమూడు వేలవరకు జీతాలు నిర్ణయమై వుండడం ఎంతవరకు సమర్థించదగినదో ప్రభుత్వం పరిశీలించవలసివుంటుంది.

హైకోర్టుతీర్పుపై ఆంధ్ర ఎ. జి. వోల అప్పీలు

సుప్రీంకోర్టు అనుమతి మంజూరు

న్యూఢిల్లీ, నవంబరు 30: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పుపై అప్పీలు చేసుకొనుటకు సుప్రీంకోర్టు ఇవాళ ఆంధ్రప్రదేశ్ నాన్‌గజెటెడ్ ఉద్యోగుల సంఘంవారికి ప్రత్యేక అనుమతి ఇచ్చారు.

తమ సంఘమునకు రికగ్నిషన్‌ను ఉపసంహరిస్తూ రాష్ట్ర ప్రభుత్వంవారి పుత్తర్వును సవాలుచేస్తూ అర్జీదారు పెట్టుకున్న రిట్ ను రద్దుచేస్తూ హైకోర్టుతీర్పు ఇచ్చారు. దానిమీద ప్రత్యేకంగా అప్పీలు చేసుకొనుటకు ఇప్పుడు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చారు.

సంఘం తరుపు పత్రికలలో ప్రకటన జరగటం ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తన నియంత్రణలకు వ్యతిరేకమని చెప్పి ప్రభుత్వము సంఘము రికగ్నిషన్‌ను ఉపసంహరిస్తూ నోటీసు ఇచ్చారు.

పాఠశాలలో తమకు వాక్ స్వాతంత్ర్యం భావప్రకటనా స్వేచ్ఛ వున్నాయనీ ప్రభుత్వఉద్యోగుల నడవడి నియమావలు 6, 17 18 22 రాజ్యాంగంలోని పౌరుల ప్రాథమిక హక్కులకు భిన్నంగా వున్నాయనీ అర్జీదార్లు వాదిస్తున్నారు.

రిట్ దరఖాస్తును త్రోసిపుచ్చుతూ సంఘ పౌరుడుకోదని అందువలన రాజ్యాంగసూత్రము 19 వారికి వర్తించదనీ ఆంధ్రప్రదేశ్ హైకోర్టువారు భావించారు.

నాన్‌గజెటెడ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ వి. శ్రీరాములు పై నియంత్రణలను. 1959 ఫిబ్రవరి 27 వ పేజీలో దీనిలో పాల్గొనని వారికి అడ్వాన్సు ఇంక్రిమెంటు ఇస్తూ ప్రభుత్వం జారీచేసిన పుత్తర్వును సవాలు చేస్తూ కూడా గుండు రిట్లు దాఖలు చేశారు. ప్రభుత్వ పుత్తర్వు పక్షపాతముగా వుందన్నారు. ఈ సంఘం 64 వేల మందికి ప్రాతినిధ్యం వహిస్తున్నది.

శ్రీకాకుళం జిల్లా పరిషత్తు

అధ్యక్షుడుగా శ్రీ బెండి కూర్మన్న ఎన్నిక

శ్రీకాకుళం, నవంబరు 30: జిల్లా కలెక్టరు శ్రీ ఎమ్‌బుల్లా అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీకాకుళం జిల్లా పరిషత్తు అధ్యక్షుడుగా శాసనపరిషత్తు సభ్యుడు శ్రీ బెండి కూర్మన్న ఎన్నికైనారు. ఒక్క సభ్యుడు సమావేశానికి రాలేదు. మొత్తం 59 మందివచ్చారు. శ్రీ బెండి కూర్మన్నకు 29 ఓట్లు, పోటీదారి శ్రీ రాయి చంద్రశేఖరానికు 27 ఓట్లు వచ్చినవి. శ్రీ కూర్మన్న ఎన్నికైనారు.

శ్రీ కూర్మన్న పేరును అధ్యక్షుడపదవికి పార్టీ మెంబరు సభ్యుడు శ్రీ బి. రాజగోపాలరావు ప్రతిపాదించారు. శాసన సభ్యుడు శ్రీ లుకలాపు లక్ష్మణదాసు బలపరిచారు.

శ్రీ చంద్రశేఖరరావు పేరును టి. సత్యనారాయణ ప్రతిపాదించారు. శాసనసభ్యుడు శ్రీ పెద్దర్ల రాములు బలపరిచారు.

అతిరుచాత శ్రీ బెండి కూర్మన్న అధ్యక్షతన ఉపాధ్యక్షుని ఎన్నిక జరిగింది. ఉపాధ్యక్షుడుగా స్వాతంత్ర్యపార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీ కొత్తపల్లి పున్నయ్య ఎన్నికైనారు. శ్రీ పున్నయ్యకు 36, వారితో పోటీచేసిన జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. సీతారామయ్యకు 21 వోట్లు వచ్చినవి. శ్రీ పున్నయ్య పేరును ఉపాధ్యక్షుడపదవికి శ్రీ త్రిపురాన రాఘవదాసు ప్రతిపాదించారు. శ్రీ సిమ్మా జగన్నాథం బలపరిచారు. శ్రీ కె. సీతారామస్వామి పేరును శ్రీ బి. రాజగోపాలరావు ప్రతిపాదించారు. శ్రీ లక్ష్మీనరసింహుండోర బలపరిచారు. శ్రీ పున్నయ్య ఎన్నికైనారు. ఎన్నిక తరువాత డాక్టరింపు జరిగింది.

(స్వ. వి.)

కరీంగంజ్, నవంబరు 29: సిలట్, కచార్ ప్రాంతాలలో భారత పాకిస్తాన్‌ల సరిహద్దు నిర్ణయం డిసెంబరు 15-వ ప్రాంతమైనప్పటికీ కాలంవలన ఆటికి పూర్తి కాగలదని అధికారికత్వ పేర్కొనడ తెలియవచ్చింది.

పాకిస్తాన్ అధికారులు తమపైన్యాలను సరిహద్దు రేఖనుంచి 150 గజాలు ఉపసంహరిస్తున్నట్లు, కంబెర్లాలు మొదలైనవాటిని ధ్వంసం చేస్తున్నట్లు పాకిస్తాన్ నుంచి వచ్చినవారు వెల్లడి చేశారు.

ఆదిలాబాదు జిల్లాపరిషత్తు

కమ్యూనిస్టు మద్దతుతో కాంగ్రెసువాది గెలుపు

అధికార అభ్యర్థి ఓటమికి ఆందోళన

హైదరాబాద్, నవంబరు 30: ఆదిలాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షపదవికి అధికార కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. నరసారెడ్డిపై ఆ పదవికి కాంగ్రెసువాది శ్రీ రంగారావు ఎన్నికను ప్రదేశ్ కాంగ్రెసు సంఘంవారు తీవ్రమైన సంఘటనగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. శ్రీ రంగారావును ఉపాధ్యక్షుడ పదవికి అధికార అభ్యర్థిగా నిర్ణయించారు. అధ్యక్షపదవికి శ్రీ నరసారెడ్డి పోటీ చేయాలనే నిర్ణయం ప్రదేశ్ కాంగ్రెసు ప్రతినిధి శ్రీ మీర్ అహమ్మద్ అలీ ఖాన్ సమక్షంలోనే జరిగింది. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రంగారావును జిల్లాలోని శ్రీ అనన్నమం. పి, శ్రీ వెంకటస్వామి, శ్రీ అరీఫ్ ఖాన్‌లవంటి ప్రముఖ కాంగ్రెసువాదులు బలపరుస్తున్నారు.

అధికార అభ్యర్థినే ఎన్నుకోవాలని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీయుతులు కె. ఎస్. వారయణ్, అన్నం, విశ్వనాథరావులద్వారా ప్రత్యేకంగా ఆదేశంకూడా పంపివున్నారు.

కాని ఇద్దరు కమ్యూనిస్టు సభ్యులు పట్టుతో శ్రీ రంగారావు ఎన్నికైనట్లు తెలుస్తోంది. సభ్యత్వ ఎన్నికల కూడా సలుగుగు అధికార కాంగ్రెసువారు ఓడిపోయారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ కార్యాలయ భవన నిర్మాణం

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిచే శంకుస్థాపన

తిరుపతి, నవంబరు 30: ఇది వరకు మరి యేవాయకునితోనూ సమాకూరని ఎంతగా ఆంధ్ర ప్రజలు తిరగో వాకరించారనీ, అంతకు కలలోలన్న ఇతర రాష్ట్రాల ప్రజలకు ఈ సంగతి చెప్పి ఆంధ్ర ప్రదేశ్‌ను ఆదర్శంగా పెట్టుకొని పనిచేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తానని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వ్యవహార నిర్వహణ విభాగం భవనాలకు శంకుస్థాపన చేస్తూ ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి దేవాదాయ ధర్మాదాయాల శాఖ కమీషనరు శ్రీ పి. లక్ష్మయ్య, చిత్తూరు జిల్లా పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎ. బలరాము రెడ్డి, శాసన పరిషత్ సభ్యుడు శ్రీ కె. ఆదికేశవులు నాయుడు మొదలైన వారు సభకు వచ్చారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. గోవిందరాజులు నాయుడు స్వాగతం చెప్పి, ఈ విశ్వవిద్యాలయం పట్ల ముఖ్య మంత్రి ఆదరాభిమానాలను వివరించారు. రాష్ట్ర ప్రజలకు ముఖ్య మంత్రి చాలా సేవ చేశారు. కనుక ఆసేవకు ప్రతిఫలంగా అఖిల భారత కాంగ్రెసు అధ్యక్ష పదవి లోకి వెళ్ళినా దన్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం కార్యకలాపాలను వివరించారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, పరిశ్రమ తన నవస్సులో ఎప్పుడూ ఉంటుందంటూ. ఈ విశ్వవిద్యాలయం యేర్పాటు చట్టాన్ని చేయడంలో ఎదుర్కొనవలసిన కష్టాలను ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వివరించారు. ప్రకాశంగారి హయాంలో శ్రీ వెంకటేశ్వరస్వామి కృపవలితంగా ఈ సంస్థను ఏర్పాటు చేయాలని అన్నారు, అప్పట్లో వచ్చిన సమస్యలు దృష్ట్యా పోనీ, ఈ విశ్వవిద్యాలయం కీలను ఒకయేడాది బాయిదా వేయరాదా అని ప్రకాశం గారన్నారనీ, వంచివని చేస్తున్నారనే నమ్మకంతో తిరిపతి పట్టణ కీలను శాసనసభ పరిశీలనకు తీసుకు వెళ్ళడం జరిగిందన్నారు. అతిరువాత ఈ సంస్థ అభివృద్ధికి శ్రీ గోవింద రాజులు నాయుడు చేసిన కృషిని చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఎంతో వచ్చినట్లేగాని ఈపదవిని వారు స్వీకరించలేదన్నారు. అతిరువాత పుష్కరిణి తీరాలకు వచ్చే అలవాటులేని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూగారు విశ్వవిద్యాలయానికి రావడమే కాక శ్రీ వెంకటేశ్వరస్వామి అరాధనకూడా చేయడం మన అదృష్ట మన్నారు. చివరకు ఇంకొకసారి శ్రీ నెహ్రూ ఇక్కడికి వస్తారన్నారు, ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడి నప్పటి నుంచీ జరిగిన అభివృద్ధి కృషిని సమీక్షించి ప్రజలు పడుకోరించడం వల్లనే ఇంతపని జరిగిందంటూ ముఖ్యమంత్రి కృతజ్ఞత చెప్పారు, ఇంకా ఇట్లా అన్నారు: త్వరలో రాష్ట్రంలో ఎగువ కిర్మాణం రావు యేర్పడుతుంది. తిమరాష్ట్రంలో తియాగైన ఎగువ సభ రెండు మూడు సంవత్సరాలలో ఏర్పడగలదు. వారు తీర్పులు వారు తీరు, శ్రీ శైలం జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టుని కార్మాణం ఫలితంగా ఈ ప్రాంతం నుంచి పరిశ్రమలు పెరిగిపోందగలవు. నేను పాత కోపు మతివిశ్వాసాలు కలవాణి. ఏదో అతీతశక్తి మనలను నిడిపిస్తూంటూందనీ, మనం నిమిత్తమాత్రులం మాత్రమేనని నా నమ్మకం. తిరుచు ఇక్కడికివచ్చి శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించి ఉద్దిపనం పొందుతూంటాను."

"ప్రజల మనస్సేకనుక అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడ పదవిలోకి వెళ్ళినా ఆంధ్ర ప్రజలను ఎన్నటికీ మరచిపోను. ముఖ్యమంత్రిగా వున్నా, కాంగ్రెసు అధ్యక్షుడుగా వున్నా ప్రజాసేవయే నా కర్తవ్యం. నేను ఎక్కడ, ఏ పదవిలో ఉన్నా ఈ విశ్వవిద్యాలయానికి అవసరమయ్యే సేవచేయడానికి సిద్ధమే."

(స్వ. వి.)

నవంబరు 20 తేదిన మార్కాపురంలో 'పురపాలక దినోత్సవం' జరిగింది. కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య పుష్కలాలను ప్రారంభించారు. తిమ్మారెడ్డి దాయాదుల గృహసమూలను ప్రదేశ్ కాంగ్రెసు జరిపి కలెక్టరు అధ్యక్షుడిను జరిగిన సభలో మాట్లాడారు. పురపాలక సంఘాధ్యక్షుడు వందన సమర్పణ చేశారు.

అసన్‌సోల్ ప్రమాదం

మృతులు 51: కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు

బొగ్గుగనుల్లో, నవంబరు 30: అసన్‌సోల్ లో నిన్నటి రైలుప్రమాదంలో మృతుల సంఖ్య 51 కు పెరిగినట్లు స్థానికి పత్రిక ఒకటి ప్రకటించింది.

ఈ ప్రమాద కారణాన్ని గురించి భారతప్రభుత్వం దర్యాప్తు ప్రారంభించింది, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్, రాష్ట్ర కాంగ్రెసువారు ఈ విషయం పలుడిగారు. అదనపు పోలీసుసూపరింటెండెంట్ శ్రీ బ్రహ్మ ప్రతిలా హిందీ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రమాదం జరిగిన తరువాత ఆస్పత్రులలో మొత్తం 92 మందిని చేర్చామనీ, ఇందులో ఆర్మీడిక్రిడ మరణించినవారుకూడా ఉన్నారని తెలిపారు. నిన్నగినంచి ఇంటలు నిజ్యంభించి గోడమీది బనం మీద బిగుచుకుపడ్డప్పుడు ఆస్పత్రిలోనూ ఉండవచ్చు. తిరువాతి నిన్న 15 మంది చనిపోయారు. తీవ్రంగా గాయపడ్డ 28 మంది ఇవాళ ఆస్పత్రుల్లో మృతి చెందారు.

'సర్వాప్రసాద్ పాలూ అనే వ్యాపారస్థుడు తనకు నిన్న నిబంధనలకు విరుద్ధంగా తిరుగుకొంటూ తుపాకి మందును పెద్దమొత్తంలో కలపచేశాడు. అట్లాంటి అధికారం ఆయనకు లేదు. అతనిపై కేసు నోరోపణ జరుగుతున్నది. పాలూనుఅరెస్టుచేయటానికి వారంటు జారీ అయింది. కాని అతడు పరారీ అయినాడు. ధూకుడుగాను నిర్లక్ష్యంగాను ప్రవర్తించి అనేకమంది మృతికి అతడు కారకుడైనాడు. 'గేడ్డం గలవారు ఉన్న ప్రేలుడు పదార్థాలన్నా తుపాకులుగాను ఒక్కటే. అయితే ఈ ప్రమాదంలో ఇంకా ఏ పదార్థాలు పేలింది ప్రేలుడు వ్యవహారాలశాఖ ఇన్‌స్పెక్టరు లేవు చెప్పుతగ్గ

ఈ మరణం-నవారిలో స్త్రీలు 22 మంది దాకా ఉండవచ్చు. పిల్లలు చాలామంది ఉన్నారు అని శ్రీ లాహిరీ చెప్పారు.

జిల్లాపరిషత్‌ల ఎన్నికలలో కాంగ్రెసుకు అఖండ విజయం

హైదరాబాదు, డిసెంబరు 1: జిల్లాపరిషత్తుల ఎన్నికలలో కాంగ్రెసుకు అఖండ విజయం లభించింది. ఇప్పటికి ఫలితాలు తెలిసిన ఇరవైలోనూ 19 పరిషత్తులు కాంగ్రెస్ వశమైనాయి. 16 పరిషత్తుల ఉపాధ్యక్ష పదవులుకూడ కాంగ్రెస్‌వారే ఎన్నికైనారు. ఒక్క అదిలాబాద్ జిల్లాలో మాత్రం పరిషత్ అధ్యక్షుపదవికి పోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోయారు.

జిల్లాబోర్డులు నిన్నటితో రద్దైపోయాయి. రాష్ట్రమంతటా 20 జిల్లాలలోనూ నేటినుండి జిల్లాపరిషత్తుల పరిపాలన ప్రారంభమైంది.

ఇవాళ 12 జిల్లా పరిషత్తులకు నేడు ప్రారంభోత్సవం జరిగింది. చిత్తూరులో ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, తూర్పు గోదావరి జిల్లాలో ఎస్. బి. డి. పట్టాభి రామారావు, హైదరాబాదులో రంగారెడ్డి విశాఖలో కాసు బ్రహ్మానందరెడ్డి, గుంటూరులో శ్రీ సంజీవయ్య, పశ్చిమ గోదావరి శ్రీ వెంకటరెడ్డినాయకుడు, కడపలో శ్రీ తిమ్మారెడ్డి, ఆదిలాబాద్‌లో శ్రీ జె. వి. నరసింగరావు, మెదక్‌లో మెహరీనవాజ్ జంగ్, నిజామాబాద్‌లో అవగాని భగవంతిరావు ప్రారంభోత్సవం జరిపారు.

కొత్త జీతాలు

(1 వ పేజీ తరువాయి)

అతి ముఖ్యమైన సిఫారసులను "ఆంధ్ర పత్రిక" మంగళవారం పత్రికలో పేర్కొనడంతెలవరకు ప్రకటించింది. ప్రావిడెంట్ ఫండ్, సెలవులుంచి కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాలివి:

కేంద్ర ప్రభుత్వోద్యోగులందరూ విధిగా మామూలు ప్రావిడెంట్ ఫండ్‌కు డబ్బు కట్టవలెనని చేతిన సంఘం చేసిన సిఫారసును భారత ప్రభుత్వం ఆమోదించింది.

జీతంలో నూటికి 81/8 రూపాయలు తంతున ఈ వరకే ప్రావిడెంట్ ఫండ్ పద్దు కిస్తున్నవారు ఇకముందుకూడ అదే పద్ధతిని కొనసాగించాలి. ఇతరులు తమ జీతంలో నూటికి కనీసం ఆరు రూపాయల సాధారణ (జనరల్) ప్రావిడెంట్ ఫండ్‌కు కట్టాలి.

పరిపాలనా నిర్వహణలో పొదుపును ప్రభుత్వం గట్టిగా పాటించాలనుకుంది. పరిపాలనా విధానాలను మరింత సులభము, సహేతుకము చేస్తారు. ఇంగువల్ల కొందరు అనవసర ఉద్యోగులుగా, అనవసరపు ఉద్యోగులుగా తేలి పనిచ్చు. విరికి ప్రభుత్వం ఉద్వాసన చెప్పగు. మున్ముందు ఖాళీ ఏర్పడే ఉద్యోగాలకు వీరిని తీసుకొన్నారు.

సెలవుల తగ్గింపు

ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు, ఉద్యోగులకు కొజబల్ సెలవు, వారి పనిగంటలు గురించి చేతిన సంఘం చేసిన సిఫారసులపైకూడా ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు చేసింది.

ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ఏడాదికి 23 నుంచి 16 కు, కొజబల్ సెలవు 15 నుంచి 12 కు తగ్గించాలని, నెలలో ఒక్క శనివారం పూర్తి సెలవుగా పరిగణించాలని తీర్మానించారు. మిగిలిన శనివారాలు పూర్తి పనిదినాలుగా భావించాలన్నమాట.

కనీస వేతనం పెంచినందువల్ల, ఫీజును సరుపాయాలు వృద్ధి చేసిన కొరగంగ, పనిగంటలలో ఈ కొద్ది హెచ్చింపును ప్రజలు ఆమోదిస్తారనే ప్రభుత్వం విశ్వసిస్తున్నది. ఉద్యోగులు మునుపటికంటే ఎక్కువ పని చేయవలసిన ప్రభుత్వంతో పాటు ప్రజలుకూడా కోరవలరని ఆశిస్తున్నది.

మరికొన్నింటిపై త్వరలో నిర్ణయాలు

కేంద్రప్రభుత్వ పనివారల ఉద్యోగ నిబంధనలు గురించి చేతిన సంఘం ఇక్కడ సిఫారసులు చేసింది. వీటిని ప్రభుత్వం యింకా పరిశీలిస్తూ వున్నది. వీలైనంత త్వరలో నిర్ణయాలు చెయ్యనున్నది.

కేంద్ర చేతిన నిర్వాహక సంఘం నిర్వహించిన అనూహ్యమైన కృషిని ప్రభుత్వం ప్రశంసిస్తున్నట్లు శ్రీ మురారి జేశాయ్. శ్రీ గోపాలరెడ్డి ప్రకటించారు. ఈ సంఘం అనేక క్లిష్ట సమస్యలను పరిశీలించి, వివరమైన, విస్తృతమైన, నూతనవివయ విలువైన సిఫారసులను సమర్పించడంద్వారా అమూల్యమైన కృషి నిర్వహించినదని రుజువులు ఉగ్గడించారు.

ప్రజా సౌభాగ్యం ప్రథమ కర్తవ్యం

హైదరాబాదుజిల్లా పరిషత్తుప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టరు చేరోగా జరిగింది. మంత్రిక్షి పూపత్ అధ్యక్షుడు డాక్టరు యస్. యం. లక్ష్మీ నరసయ్య ఉపాధ్యక్షుడు శ్రీ బోజి రెడ్డి గార్లకు కలెక్టరు శ్రీ బి. ఎఫ్ దిత్తియా, (ప్రణాళిక) ఉద్యోగి శ్రీ జె. యం. పర్వారు ఆలీ ప్రసంగించారు.

మంత్రిగారు ఇంకా ఇలా అన్నారు: "ఈ పుత్తివం చూస్తూవుంటే వాకు ఇంతా ఒక కలలాగా వుంది. నేను, నా సహచరుడు శ్రీ మాడపాటి హనుమంతరావు నైజాం పాలనలో ప్రజాస్వామ్య పాలనకోసం ఆందోళన ప్రారంభించినప్పుడు ఆ ఆందోళన సఫలతాన్ని మా జీవితంలో చూడగలమా అనుకునే వాళ్ళం. పాతిమాయాంలో నేను హైదరాబాద్ బోర్డు పాలికి ప్రతినిధిగా పనిచేశాను. కాని జిల్లాలోని గ్రామాల్లో అధికారుల చేత ఒక్క పాఠశాలను పెట్టించలేకపోయాను. హైదరాబాద్ జిల్లా అంతా పర్షియాన్ అని చెప్పి నైజాం పాఠశాలల క్రింద డబ్బు ఖర్చు పెట్టనిచ్చే వారుకారు. పరిఖాస్ నుండి ఆదాయం ఏమీ లేనందున ప్రభుత్వ విద్యా శాఖవారు డబ్బు ఏమీ కేటాయించేవారు కాదు. జిల్లా అంతా జాగీర్దార్ల క్రింద పూడేదివారికి ప్రజల శ్రేయస్సు యందు లక్ష్యం తక్కువ. 1946 లో పూర్వపు హైదరాబాద్ కమ్యూనిస్టుల్లో జాగీర్దార్ల రద్దుకు బలమును ప్రతిపాదించాలనుకున్నాను. కాని నైజాంగారు అప్పుడు అనుమతి ఇవ్వలేదు. 1928 లో ప్రభుత్వ ప్రవేటు యాజమాన్యంలోని పాఠశాలలు రికగ్నిషన్ రద్దుచేశారు. దాంతో వాటిలోనుండి పాఠశాలలు మూతపడ్డాయి. ప్రవేటు యాజమాన్యము క్రింద పాఠశాల ఏర్పాటుకు అనుమతి లభించడం అసాధ్యంగా వుండేది. ఆరోజు పరిస్థితులను, పట్టణాల పరిస్థితులను చూస్తూ వుంటే అంతా ఒకకలగా వుండేదాకు. అయితే ఇది కలమాత్రం కాదు. జరుగుతున్న మార్పులు ప్రత్యక్షంగా కంటికి కనబడుతూ నే వున్నాయి.

స్వాతంత్ర్యం వచ్చి పదేళ్లు అయినా ఎరిగిఉంటేని వారే చిక్కబడుచుకోవాలనేభావం ప్రజలకు కలుగలేదు. అందువలన ఇప్పుడు ఈ పంచాయతీలను, సమితులు, పరిషత్‌లను ఏర్పాటు చేస్తున్నారు.

ఈ నూతన అధికార వికేంద్రీకరణ జయప్రదం అవుతుంది. అధికారాన్ని ప్రజా శ్రేయస్సుకోసం వినియోగించినట్లయితే భ్రాంతి సభ్యులపైనవుంది. ప్రజల దారిద్ర్యాన్ని తొలగించటం సభ్యుల ప్రధానకర్తవ్యంగా వాలి. అందుకు ఒకవైపునుంచి వృత్తి తెచ్చి అధికం చేయాలి మరొకవైపునుంచి ఉద్యోగ అవకాశాలను ఎక్కువ చేయటం అవసరం. ఏమైనా ఆహారం, వస్త్రం విషయంలో స్వయం సమృద్ధం గావటం అవసరం. ఇందుకు అధికారులు అధికారులు కలిసిమెలిసి పనిచేయాలి, డాక్టరు లక్ష్మీనరసయ్య, బోజిరెడ్డి అనుభవంగలవారు వారి హయాంలో పరిషత్ ఆదర్శప్రాయంగావని చేయగలదని ఆశిస్తున్నాను." అన్నారు.

డా॥ లక్ష్మీనరసయ్య మంత్రిగారిని పరిషత్తు ప్రారంభోత్సవం చేయగోరుతూ పరిషత్‌లో ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నూతన అధ్యాయం ప్రారంభమైందని అన్నారు.

"రాష్ట్రంలోనుల్లా హైదరాబాద్ చాలా వెనుకబడిన ప్రాంతం. పోలీసు చర్య చరిమిలా మాత్రం కొద్ది కొద్దిగా అభివృద్ధి మార్గంలోకి వస్తోంది. సమాజ సంక్షేమ కార్యక్రమం క్రింద చాలాపని జరిగింది. అయితే ఈ కార్యక్రమంతో ప్రజలకు సన్నిహిత సంబంధంలేదు. పోలీ అభివృద్ధి దురకుగా సాగదు. ఇప్ప

ఫల పరిశోధన

కోడూరులో ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు

హైదరాబాద్, నవంబరు 30: భారత ప్రభుత్వంవారి కోర్కెననుసరించి రాష్ట్రప్రభుత్వం కడపజిల్లా కోడూరులో త్వరలో ప్రాంతీయ ఫల పరిశోధనా కేంద్రమును ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం లక్ష రూపాయలు కేటాయించి వున్నారు.

పశ్చిమగోదావరిజిల్లా తణుకులో అరటి రకాలు చేయదలచారు.

హైదరాబాద్‌లో ద్రాక్ష గూర్చి, నంగారెడ్డిలో మామిడి గూర్చి పరిశోధన జరుగుతున్నది.

పొట్టి శ్రీరాములు కంచు విగ్రహాలు

రాజధానిలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నం

హైదరాబాద్, నవంబరు 30: అమరజీవి పొట్టి శ్రీరాములు జ్ఞాపకార్థ సమితి యాజమాన్యమున డిసెంబరు 13 నుండి మూడురోజుల పాటు జరుగుతుంది.

సమితి ఆవిర్భావ 28 తేదీన జరిగిన సమావేశంలో హైదరాబాద్‌లో అవిడి సెంటరీలోను, నిజాం బాగ్ లో రాష్ట్రపతి రోడ్డులోను శ్రీరాములు కంచు విగ్రహాలను ఏర్పాటు చేయాలని హైదరాబాద్, నిజాంబాద్ కార్పొరేషన్‌లను కోరాలని నిశ్చయించారు.

విరవాడలో 130 ఇండ్లు దగ్ధం

పిఠాపురం నవంబరు 27: ఇచ్చటికి 8 మైళ్లదూరంలో వున్న విరవాడ గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించినది. 130 ఇండ్లు కాలిపోయినవి. సుమారు 40 వేలు ఆస్తినష్టం కలిగినదని తూర్పు గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ బి. ప్రకాశరెడ్డి తెచ్చిచూచి రు 3500 వెంటనే మంజూరుచేసి బాధితులకు పంచిపెట్టారు. సమితి అధ్యక్షులు శ్రీ తుమ్మల శ్రీరాములు శ్రీయుతులు ఆర్. వి. బి. వీరరాఘవస్వామి, డి. వి. కె. మూర్తి తదితరులు, బాధితులకు అన్నదానము, వస్త్రదానము చేసినారు.

ఉత్తరప్రదేశ్ శాసన సభ ఉపఎన్నిక

లాఖనా, నవంబరు 30: ఉత్తర ప్రదేశ్ (రాష్ట్ర) శాసన సభకు జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి లాల్ బహదూర్ సింగ్ గెలిచారు. పోటీలోనున్న ప్రజాస్వామ్య కాంగ్రెస్ శ్రీ కిషన్ పటేల్ కంటే 14,493 వోట్లు ఎక్కువ పొందినారు. ఆ నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ సజ్జన్ దేవి మస్తాల్ మరణం కారణంగా ఈ ఉపఎన్నిక జరిగినది. (స్వ. వి.)

ప్రాథమిక ఉపాధ్యాయుల బర్తరఫ్ అధికారం ఎవరిది?

హైకోర్టులో 'రిట్' దరఖాస్తు దాఖలు

హైదరాబాదు, నవంబరు 26: ప్రాథమిక విద్యాచట్టం ప్రకారం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను బర్తరఫ్ చేసేందుకు ఆయా పాఠశాలల పాలకవర్గాలకు అనుమతి ఇవ్వడం, లేదా నిరాకరించే అధికారం పాఠశాలల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లకుమాత్రమే ఉండగా ఆ అధికారాన్ని గుంటూరుజిల్లా విద్యాశాఖాధికారి చలాయించడం సబబుగా లేదని పేర్కొంటూ రిట్ పిటిషన్ ను హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎమ్. వేదవల్లి పతి కొట్టివేసుకున్నారు.

ఈ అభియోగానికి సంబంధించిన పాఠశాల గుంటూరు నగరంలోని విద్యాశాఖాధికారి గమనించలేదు. 19-8-59 తేదీ జిల్లా విద్యాశాఖాధికారి ఇచ్చిన ఉత్తర్వు ప్రకారం కాదనే అప్పీలు విచారణ పూర్తి కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి గమనించలేదు. సంజాయిషీ చెప్పేందుకు దరఖాస్తుదారుకు సహేతుకమైన వ్యవధి ఇవ్వకుండా పాఠశాల గుర్తింపును విరమించేసామంటూ 7-8-59 న జిల్లా విద్యాశాఖాధికారి ఉత్తర్వులు ఇచ్చారు."

"వ్యాయం కోసం ఉన్న తాధికారాలకు పాఠశాల పాలకవర్గం అప్పీలు చేస్తున్న సందర్భంలో పాఠశాల పాలకవర్గం ఏదో తప్పు చేసిందని అనడం న్యాయం కాజాలదు."

దరఖాస్తుదారు తరఫున శ్రీయుతులు ఎస్. వి. కొండప్ప, ఎస్. ఎల్. చెన్నకేశవరావు గారలు వాదించారు.

విజయవాడ సంఘంవారు గత 15 వ తేదీ ఆదివారం భారత వైద్యసంఘం హాల్లో పశ్చిమ గోదావరిజిల్లా వరద బాధితుల సహాయార్థం 'ఆపద్బాంధవులు' అనే నాటిక ప్రదర్శించారు. వ్యా॥ శ్రీ భీమశంకరం అధ్యక్షత జరిగింది చారు.

* * *

ఈ సామాన్య పరిజ్ఞాన్ని ప్రాంతంలో పరిశీలించి వుండగా డాక్టరు కాంచనతో మాట్లాడినాను ఆ రెసు చేసినందుకు అనుమతిగా సికింద్రాబాద్ పోలీసు పార్టీ మరుగుపరిచారు వాడు దోపిడిపుట్టు ప్రదర్శనం జరిపారు.

న్యూఢిల్లీలో అమెరికా అధ్యక్షుని కార్యక్రమం

పార్లమెంటులో ప్రసంగం: తాజ్ మహల్ సందర్శనం

అయిదురోజుల్లో రెండు దఫాలు శ్రీ నెహ్రూతో అంతరంగిక చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 30: అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవరు డిశంబరు 9 వ తేదీన ఇక్కడకు రాగానే, భారత రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ప్రధాని శ్రీ నెహ్రూలు విమానాశ్రయంలో స్వాగతం చెబుతారు. అమెరికా అధ్యక్షునికి డిశంబరు పదవ తేదీన రాష్ట్రపతి భవనంలో ప్రభుత్వపు విందు జరుగుతుంది. ఆ రోజునే భారత పార్లమెంటులో శ్రీ ఐసెన్‌హోవరు ప్రసంగిస్తారు కూడా.

అయిదురోజుల పిమ్మట డిశంబరు 14 వ తేదీ ఉదయం 6-40 గంటలకు శ్రీ ఐసెన్‌హోవరు ఇక్కడనుండి బయలుదేరి వెడతారు.

నేడిద్దాట ప్రకటించబడిన అమెరికాఅధ్యక్షుని కార్యక్రమం ప్రకారం డిశంబరు 9 వ తేదీ సాయంకాలం రాలుసున్నర గంటలకు విమానాశ్రయంలో దిగుతారు. అక్కడకు స్వాగతం చెప్పడానికి వచ్చిన విదేశరాయబారులను, మంత్రులను, పార్లమెంటు సభ్యులను, అధికారులను కలుసుకున్న పిమ్మట ప్రభుత్వ లాంఛనాలతో వూరేగింపుగా రాష్ట్రపతి భవనానికు వెడతారు. ఆ రోజునాయనకు ఎలాంటి కార్యక్రమాలు వుండవు.

పదవ తేదీ ఉదయం శ్రీ ఐసెన్‌హోవరు ప్రధాని నెహ్రూను ఆయన భవనంలో కలుసుకుంటారు. దాదాపు గంటలసేపు అక్కడవుండి, విందు చేస్తారు కూడా. అంతకుముందుగా శ్రీ నెహ్రూ అమెరికా అధ్యక్షుని కలుసుకుంటారు.

డిశంబరు 10 వ తేదీ ఉదయం రాజఘాట్‌కువెళ్ళి, మహాత్మాగాంధీ సమాధికి పుష్పగుచ్ఛాన్ని సమర్పిస్తారు రాజఘాట్‌లో ఒక మొక్కనుకూడా నాటుతారు. ఆ రోజునే పార్లమెంటు సమావేశంలో ప్రసంగిస్తారు. రాత్రికి భారత అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ శ్రీ ఐసెన్‌హోవర్ గౌరవార్థం రాష్ట్రపతి భవనంలో విందు చేస్తారు.

డిశంబరు 11 వ తేదీన ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనానికి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రారంభోత్సవం చేస్తారు. ప్రదర్శనపు ఆవరణకు బయటవున్న మైదానంలో ఈ సభ జరుగుతుంది. శ్రీ ఐసెన్‌హోవర్ కూడా ఈ సభకు హాజరౌతారు. ఆ తరువాతి భారతి, అమెరికా అధ్యక్షులుఇద్దరూ కలిసి అమెరికా ప్రభుత్వ విభాగానికి వెడతారు. అక్కడ "అమెరికా మేలా"కు శ్రీ ఐసెన్‌హోవరు లాంఛన ప్రాయంగా ప్రారంభోత్సవం చేస్తారు: ఆ రోజు ఉదయమే శ్రీ ఐసెన్‌హోవరు, న్యాయశాస్త్రాచార్యుడుగా గౌరవ విద్యాదను పొందడానికి ఢిల్లీ విశ్వవిద్యాలయానికి వెడతారు. అమెరికా రాయబారి కార్యాలయాన్ని కూడా సందర్శిస్తారు.

12 వ తేదీన ప్రశాంతంగా కాలం గడుపుతారు. ఆ రోజున డాక్టర్ రాజేంద్రప్రసాద్ తన భవనంలోయిచ్చే విందుకు హాజరౌతారు. రాత్రికి ప్రధాని శ్రీ నెహ్రూ గౌరవార్థం అమెరికా అధ్యక్షులు విందు చేస్తారు.

డిశంబరు 13 వ తేదీ ఆదివారం విరువనంమీద ఆగ్రా వెడతారు. విమానాశ్రయంనుంచి అమెరికా భూసారనిపుణుడు డా॥ స్కూల్‌నోవర్‌తో కలిసి అక్కడకు 12 మైళ్ళ దూరంలో విచ్చూరీ గ్రామంలోవున్న సహజీవికోవ కేంద్రాన్ని చూస్తారు. లండాలోని గ్రామీణ శిక్షణ కేంద్రంలో వుంటూ, కొన్ని సంవత్సరాలుగా అక్కడ పని చేస్తున్న డా॥ స్కూల్‌నోవర్ సమాజ వికాసకేంద్రం వివరాలను శ్రీ ఐసెన్‌హోవరుకు వివరిస్తారు. అప్పుడు టాజ్ మహాలు కూడా చూసి మధ్యాహ్నానికి న్యూఢిల్లీకి తిరిగివస్తారు. ఆ సాయంకాలం రామలీలా మైదానంలో జరిగే సభలో పౌరసత్కార పత్రాన్ని స్వీకరించి, రాష్ట్రపతి భవనంలో ప్రధాని శ్రీ నెహ్రూతో కలిసి విందు చేస్తారు. 14 వ తేదీ ఉదయం ఆరుగంటల వేళకు నిజాంపాలకు ఇక్కడనుండి విమానంలో బయలుదేరి వెడతారు.

ఐక్--నెహ్రూ చర్చలు

వాషింగ్టన్, నవంబరు 30: అమెరికా అధ్యక్షుడు న్యూఢిల్లీలోవుండగా భారత ప్రధాని శ్రీ నెహ్రూతో, ఆయన కలిసి అంతరంగికంగా సమాలోచనలు జరుపుకొనడానికి కనీసం రెండు అవకాశాలు వుండగలవని అమెరికా అధ్యక్షభవనం ప్రతినిధి నేడు ప్రకటించారు. డిశంబరు 9 వ తేదీ సాయంకాలం నాలుగున్నరకు, కోబుల్‌నుంచి భారత రాజధానికి చేరగల శ్రీ ఐసెన్‌హోవర్ రెండు గంటలపాటు కార్యక్రమం వివరాలను ఆయన నేడు ప్రకటించారు.

డిశంబరు 10 వ తేదీ ఉదయం శ్రీ నెహ్రూ అమెరికా అధ్యక్షునితో సమాలోచనలకు విస్తారం. దాదాపు 10గి నిముషాలపేపు వాగ్దానమ్యా సమాలోచనలు జరుగగలవని, ఆ సమయంలో మరొకగు అక్కడవుండగల ఏర్పాటులేవీ కూడా ఆ ప్రతినిధి శ్రీ జేమ్స్‌హాగార్టీ వివరించారు. డిశంబరు 12 వ తేదీన శ్రీ ఐక్-నెహ్రూలు కలిసి భోజనం చేస్తారు. అప్పుడుకూడా మరొక్కసారి సమావేశమవుతారు: వీరే అందరితో కలిసివున్నప్పుడు ఐక్-నెహ్రూలు కలుసుకొనే అవకాశాలు కూడా వుంటాయి.

అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవరు 11 దేశాలలో సుహృద్భావ పర్యటనకు బయలు దేరడానికుముందు డిశంబరు 8 వ తేదీన అమెరికా ప్రజలను ఉద్దేశించి రేడియో ప్రసంగం చేయుగలరనికూడా నేడు అధికార ప్రకటన జరిగింది.

శిక్షణశాలలు రుసుం వసూలు పద్ధతి

తిరుపతి, నవంబరు 26: విశ్వవిద్యాలయాల అనుబంధ కళాశాలల పాలకవర్గాలు విద్యార్థులవద్ద అదనంగా రుసుం వసూలు విషయంలో విశ్వవిద్యాలయాల ఉపాధ్యాయుల సభ చేసిన తీర్మానాన్ని ఇటీవల జరిగిన సమావేశంలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సిండికేట్ ఆమోదించింది. మామూలుగా కళాశాలలు పనిచేసే వేళలలో చేసే విద్యాబోధనకు ఈ అదనపు రుసుం వసూలు చేయకూడదు. కళాశాలలు పనిచేసే సమయాలలోకాక ఇతర సమయాలలో బోధనమంచివిద్యార్థులకు ఇచ్చే ప్రత్యేక విద్యాబోధనకూ, విశ్వవిద్యాలయ పాఠ్యప్రణాళికలోలేని అభిమాన శాంశాలు లేక ప్రత్యేక శాంశాలు నేర్పినేనూ ఈ అదనపు రుసుం వసూలు చేయవచ్చు.

కాలింపాంగ్‌లో వ్యతిరేక ప్రచారం

నిఘాలో ఉంచినట్లు

డా॥ బి. సి. రాయ్ ప్రకటన

కలకత్తా, నవంబరు 30: కాలింపాంగ్ ప్రాంతంలో భారత దేశానికి విరుద్ధంగానూ, చైనాకు అనుకూలంగానూ సాగే ప్రచారాన్ని నిఘాలో ఉంచినట్లు, దానిని నిరోధించడానికి తగు కట్టుదిట్టమైన చర్యలు జరిపినట్లు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ నేడు రాష్ట్ర శాసన సభలో చెప్పారు.

పి. ఎస్. పి. సభ్యుని అల్పవ్యవధిక ప్రశ్నకు సమాధానమిస్తూ చైనా ప్రచురించిన పటచిత్ర పత్రికలు కాలింపాంగ్, డార్జిలింగ్ ప్రాంతాలలో ప్రచారంలో ఉండడం గమనించినట్లు డాక్టర్ రాయ్ చెప్పారు. వాటిలో చైనా సాధించిన ఘనమైన అభివృద్ధి (ఆర్థిక సామాజిక రంగాలలో) గురించిన వివరాలు ఉన్నవి. ఈ పత్రికలను అక్కడి పుస్తక విక్రయశాలల్లో విక్రయిస్తున్నారు. అయితే విదేశీయ వాహిత్యం దిగుమతిపై ప్రస్తుతం ఎలాంటి నిషేధము అమలులో లేదని డాక్టర్ రాయ్ అన్నారు.

కాలింపాంగ్‌లో విదేశీయుల ప్రవేశం నిషిద్ధం కాదని కూడా ఆయన చెప్పారు. కాని భారత ప్రభుత్వం ఇటీవల జారీచేసిన ఉత్తర్వు ననుసరించి విదేశీయులు అక్కడ ఉండడానికి అనుమతించే కాలపరిమితి చాలా తగ్గించడమైనదని డాక్టర్ రాయ్ చెప్పారు.

ప్రజాక్షేమం దృష్ట్యా ఇతరవివరాలు చెల్లడి చేయడానికి నిరాకరిస్తూ, విదేశీయ వ్యవహారాల శాఖతో సంప్రదించిన మీదటనే ఈ ప్రశ్నకు సమాధానమిచ్చినట్లు డాక్టర్ రాయ్ చెల్లడి చేశారు.

సరళాసాగర్ క్రింద ఆయకట్టు అభివృద్ధి

హైదరాబాద్, నవంబరు 28:— మహబూబ్‌నగరం జిల్లా ఇరిగేషన్ అభివృద్ధి మండలి కలెక్టరు శ్రీ బి. వెంకటరత్నం అధ్యక్షతన సమావేశమై ప్రపంచంలోకెల్ల పెద్దసైఫన్ డాము సరళాసాగర్ క్రింద ఆయకట్టు అభివృద్ధి గూర్చి చర్చించారు.

ఈ ప్రాజక్టుక్రింద మొత్తం బాలుగు వేల యకరాలను అభివృద్ధిలోకి తీసుకొనవచ్చేటట్లు రైతులను ప్రోత్సహించవలసిందిగా గద్వాల సబ్‌కలెక్టరుకు ఆదేశం ఇచ్చారు.

సరళాసాగర్ ప్రాజక్టుక్రింద పునరావాస నిర్మాణములు తీరును, పరిశీలించారు.

రాబీసాగు విషయంలో గద్వాలఅలంపురం, మానవపాడు వ్యవసాయ ప్రదర్శనకు తగు అవసరమైన సూచనలు జారీచేయవలసిందిగా జిల్లా వ్యవసాయ పుద్యోగిని కలెక్టరు కోరారు.

హంగరీనుంచి రష్యా సేనలు వైదొలగవు

ప్రపంచ సమస్యలే ఇందుకు కారణమని శ్రీ కాదార్ ప్రకటన

బుడాపెస్ట్, నవంబరు 30: సోవియెట్ సైన్యాలు హంగేరిలో ఇకముందు కూడా ఉండగలవని హంగేరి కమ్యూనిస్టు నాయకుడు శ్రీ జానోస్ కాదర్ నేడు ఇక్కడ పార్టీ మహాసభలో ప్రకటించారు.

హంగేరిలో రష్యా సేవల ఉనికి అంతరంగికమైన రాజకీయ పరిస్థితులకాక నేటికీ అపరిష్కృతంగా ఉన్న అంతర్జాతీయ సమస్యలే కారణమని శ్రీ కాదర్ వివరించారు.

పోలియెట్ ప్రధాని శ్రీ నికితా క్రుష్చేవ్ సమక్షంలో ఆయన పై విధంగా పేర్కొన్నారు.

అంతర్జాతీయ పరిస్థితి దృష్ట్యా అవసరమైనంతకాలమూ పోలియెట్ బలాలు హంగేరిలో ఉంటవని కూడా శ్రీ కాదర్ చెప్పారు.

ఆయా దేశాలనుంచి విదేశాల సైన్యాలను ఎక్కడెక్కడలో ఉపసంహరించే విషయమై ప్రాక్పశ్చిమ రాజ్యాలు రాయబారాలు ప్రారంభించాలని రష్యా, వార్సా సంధిసంస్థ సభ్యదేశాలతోపాటుగా హంగేరి కోరుతున్నదని శ్రీ కాదర్ అన్నారు.

హంగేరికి విరుద్ధంగా అమెరికా పాల్పడ్డ ఉద్యమాన్ని, 'హంగేరి సమస్య'ను తిరిగి చర్చనీయాంశాల పట్టికలో చేర్చడానికి ఐక్యరాజ్య సమితి జరిపిన నిర్ణయాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.

లోగడ 1956 లో తిరుగుబాటు సాగిన తరువాతి ఏర్పాటుచేసిన మొదటి కమ్యూనిస్టుపార్టీ మహాసభ ఇది.

హంగేరి, రష్యాల మైత్రిపట్ల శ్రీ కాదర్ సంతృప్తి వెలిబుచ్చారు.

ఒంటెలమీద బియ్యం రవాణా

40 బస్తాలు జప్తు

హైదరాబాద్, నవంబరు 29:— నిజామాబాదు జిల్లానుండి బొంబాయి రాష్ట్రంలోకి ఒంటెలమీద దొంగతనముగా బియ్యరవాణా చేస్తూవుండగా పోలీసుదళం నవంబరు 24 తేదీన అటకాయించి సరుకు యావత్తును స్వాధీనం చేసుకున్నారు.

బొంబాయి రాష్ట్ర సరిహద్దుల్లోని జరిపండే ఈ జిల్లానుండి దొంగతనంగా విపరీతంగా బియ్యంరవాణా అవుతూ వుంది. ఈ అక్రమ రవాణాను అరికట్టే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాదు, డిశంబరు 1 (శ్రీ కొత్తూరు వీరయ్యగుప్త, ఉస్మాన్ గంజ్, హైదరాబాదు.)

1 సన్నబియ్యం	68.00/88.00
2 దొడ్డుబియ్యం (కొత్తది)	55.00/57.00
3 అక్కులబియ్యం	57.00/60.00
4 19 నంబరు బియ్యం	58.50/64.00
5 కొట్టిబియ్యం	55/55.37
6 నెం. 24 బియ్యం	
7 ఎస్. కే. కే. బియ్యం	
8 కుసుమబియ్యం	
9 కే. 12 బియ్యం	
10 ఢిల్లీభోగాలబియ్యం	
11 తెల్లజొన్నలు	51.00/58
12 దపతిజొన్నలు	42.75/44.00
13 పచ్చజొన్నలు	39 62/40.00
14 పసుపు	112/120
15 కందులు	40.50/42
16 ఎర్రకందులు	
17 పెసలు	
19 లంగలు	
18 మినుములు	49.00/51.00
20 శెనగలు	42/43
21 తులసలు	34.50
22 శెట్లు	61.00/72
23 విత్తి	180/800
24 చింతపండు	170/297
25 ఉర్లగడ్డ	17.00/25
26 గోధుమలు	82/90
2 ఎర్రగోధుమలు	
28 మక్కగోధుమలు	
29 కుసుములు	53/55
30 నువ్వులు	95/110
31 ఇలాతిపలుకు చిన్నది	60/61
32 ఇలాతిపలుకు పెద్దది	80/82
33 ఆముదాలు	
34 పత్తిగింజలు	65/75.00
35 నూనె	16.62
36 పెద్ద కందిపప్పు	80/84
37 చిన్న కందిపప్పు	70/82
38 మినప్పప్పు	70/72
39 పెసరపప్పు	49/50
40 సనగపప్పు	78/80
41 సీరశెనగపప్పు	50/52
42 లంకపప్పు	60/61
43 పసియాలు	120.00/131
44 ఇలాతికొయ	40.50/49.50

బంగారు మార్కెట్

హైదరాబాదు, డిశంబరు 1: శ్రీ పమ్మరాజు రాఘవులు గారి చంద్రయ్య, వెండి బంగారాంవర్తకులు, సిద్ధియాంబర్ బజార్. హైదరాబాదు. ఫోన్ నెంబరు 4690.

1. బంగారం	124.00
2. అశోక చీపురులు	124.25
3. వజరము	80.00
4. వెండి 100తులాలు	206 50
5. చిల్లర తులం	2.9

మద్రాసు

మద్రాసు, డిశంబరు 1

వజరము (చిల్లరధర)	రు. 82-8-0
ఎస్. ఎం. తులం	137-0-0
యూనా బంగారం	రు. 124-0-0
వెండిదిమ్మలు రేటీ (100తు)	214-0-0
వెండి చిల్లరధర (తులం)	2-3-0

ఆముదం

500 బా॥ తిరుపత్తూరు 880

వేరుశెనగనూనె

(500 పౌనుల బారుకు 1 కే)

మద్రాసు గిడ్డంగిపై చిల్లరగా

ఎక్స్‌పెల్లర్ 8% యస్. యస్. ఎ. రేటీ	రూ. 849

వేరుశెనగపప్పు

(531 పౌనుల బారుకు 1-కే)

(ఎండుకొలుపు వేరుశెనగపంట)

"పీబట్స్" కొత్తది	175-180

కొబ్బరినూనె

(87 పౌనుల డబ్బా 1-కే)

క్వీలన్ యం. యస్.	రూ 43.00
ఆరోస్	రూ 41.25
రాజా	రూ 41.25
వేరుశెనగపెండి (160 పౌ॥ బస్తాఒకటికే)	
ఎక్స్‌పెల్లర్	రూ 26.00

బొంబాయి మార్కెట్

బొంబాయి, డిశంబరు 1:

వెండి రేటీ	రు. 210-4-0
బంగారం రేటీ	రు. 128-3 0
వజరము	రు. 81 3.0

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, నవంబరు 27: మార్చి వాయిదా ధరలు ఈ వేళ ఇలా ఉన్నవి:

ప్రారంభి ధర	88.14
ముగింపు ధర	88.10

ప్రపంచ వ్యవసాయ సంతలో ఆంధ్రదేశపు పశుగణ ప్రదర్శన

ఒంగోలు, పుంగనూరు నెల్లూరు ప్రాంతాలనుంచి ఢిల్లీకి పశువుల రవాణా

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 30: న్యూఢిల్లీలో డిశంబరు 11 వ తేదీ నుంచి జరుగనున్న అంతర్జాతీయ వ్యవసాయక ప్రదర్శనం సందర్భంలో ఏర్పాటు చేస్తున్న పశువుల ప్రదర్శనంలో పాల్గొనేందుకు గాను ఆంధ్రప్రదేశ్ నుండి వివిధజాతీయ, ప్రాంతీయ ప్రదర్శనములలో ప్రథమ బహుమతులు పొందిన ఉత్తమమైన 420 గోవులు, రెండు పుంగనూరు జాతి పశువులను, రెండు నెల్లూరు జాతి గొర్రెపోతులను, రెండు ఆడగొర్రెలను, హైదరాబాదు ప్రాంతమునుండి కొనితరబడిన నాలుగు జత అస్సీలజాతి కోళ్లను ఇక్కడి నుండి నిన్న న్యూఢిల్లీకి రవాణా చేశారు.

కృష్ణాజిల్లా వెటరినరీ ఇన్‌స్పెక్టరు శ్రీ నుల్లాద కొమేశ్వరరావు యీ పశువులను పంపించుటకుగాను అన్ని ఏర్పాటులూ చేశారు.

ఈ సంవత్సరం జెంటు కూడా, మద్రాసులలో జరిగిన ప్రదర్శనలలో కరవది ఆబోతు ఎత్తు భూమినుండి మూపురం పై వరకు 5 అ. 10 అం. లు. రెండు కొమ్ములమధ్య దూరము 6 అం. లు. ముక్కు నుంచి కొమ్ముల మధ్య బొడిపెవరకు 1 అ. 10 అం. లు రెండు కళ్ళమధ్య దూరము 9 అం. లు. నుదురు 8½ అం. మెడ 24 అం. లు. జబ్బకీలు బుడిపనుండి తుంటి బొడిపవరకు 5 అ. 6 అం. లు. మూపురం నెనుకనుండి ముందు కాలి జబుకు ఖాళంజ్యాతా వడుంచుట్టు కొలత 7 అ. 2 అం. బరువు 1400 పౌనులు. ఇంతటి కొలతలుగల ఆబోతు దొరకడం అరుగు.

'గుగ్గు' ఆవు కొలతలు: ఎత్తు 62 అం. లు; రెండు కొమ్ములమధ్య దూరం 4½ అం. లు; చుట్టి పెళ్ళగలుండి రెండు కొమ్ములమధ్య సన్నబొడి వరకు దూరం 19½ అం. లు; రెండు కళ్ళమధ్యదూరం 8½ అం. లు; నుదురు 8 అం. లు; మెడ 27 అం; పొడవు 62 అం. లు; మూపురం వెనుకనుండి ముందు కాలివరకు భాగం ద్వారా వడుంచుట్టు కొలత 76 అం. లు; బరువు 1200 పౌనులు.

విద్యుత్ సహాయంతో గానుగ నూనె

పనివారల తగ్గింపు తీరదని మంత్రి సూచన

వరంగల్లు, నవంబరు 28. మేలురకం గానుగనూనె తీయుటలేక విద్యుచ్ఛక్తి సహాయం తీసుకోవాలని మంత్రి శ్రీ అనగాని భగవంతరావు దక్షిణ ప్రాంత గ్రామీణ చమురు పరిశ్రమదారుల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ సూచించారు.

ఈ సమావేశం సభంపల్లిలో జరిగింది మంత్రి రాలేకపోయినందున వారి ఉపన్యాసాన్ని ఖాదీ గ్రామపరిశ్రమల మండలి రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ పాంబయ్య చదివారు. మండలి సభ్యుడు జాపేరిభాయ్ పటేల్ ప్రారంభించారు. దక్షిణాది రాష్ట్రాల ప్రతినిధులందరూ పాల్గొన్నారు.

మంత్రి తిను ఉపన్యాసంలో గానుగలు విద్యుచ్ఛక్తి సహాయం తీసుకున్నంతమాత్రాన, ఈ పరిశ్రమపై ఆధారపడిన వారిని నిరాధారులుగా చేయరాదని, నూనె వృథాగాకుండాను, మేలురకం నూనె తీసేందుకున్నూ మాత్రమే విద్యుచ్ఛక్తి వాడకం జరగాలని కోరారు. దేశంలో నాలుగు లక్షల గానుగలున్నవని, ఇవి గ్రామాలలోనూ నూనె పరఫరా చేయుగల్గడమేగాక, అనేక మందికి జీవనోపాధి చూపిస్తున్నవని పేర్కొన్నారు.

హైదరాబాద్, నవంబరు 27: ఉస్మానియా విశ్వవిద్యాలయ వైజ్ఞానిక కోత్సవములకు డాక్టరు వి. మధుసూదన రెడ్డిని అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. వి. వి. కళాశాల విద్యార్థి శ్రీ జి. మనోహరరావును సాహిత్య కార్యదర్శిగనూ, ఆర్ట్సుకళాశాల విద్యార్థి శ్రీ కె. రాజ రెడ్డిని ప్రచార కార్యదర్శిగను ఎన్నుకున్నారు.

వికలాంగులైన పిల్లలకు విద్యా సంస్థ

ఆంధ్ర మహిళాసభ కృషి

ప్రజా సహాయానికి విజ్ఞప్తి

మద్రాస్, నవంబరు 30: అడయార్‌లోని, ఆంధ్ర మహిళాసభ వర్సింగ్ హోంలో 1960 జనవరి 20 తేదీన అంగవైకల్య శిశు పునరావాస, విద్యా కేంద్రమునకు శ్రీమతి ఇందిరా గాంధీ ప్రారంభోత్సవం జరుపుతారు.

ఈ కేంద్రమునకు ఆంధ్ర మహిళా సభ దర్శకర్తలలో ఒకరు శ్రీ వి. హనుమంతరావుగారు లక్ష రూపాయలు విరాళము ఇచ్చి వున్నారు. ఇదిగాక భారత ప్రభుత్వంవారు ఇచ్చినరు 1,84,000 లగ్రాంటు సహాయంతో సభ ఈ కేంద్రమును నిర్వహిస్తున్నారు.

ఈ పథకమును అమలు జరిపే నిమిత్తం డాక్టరు ఎ. లక్ష్మణస్వామి ముదలియార్ అధ్యక్షతన క్రింద ఒక సలహా సంఘమును కూడా ఏర్పాటు చేశారు. మద్రాస్ ప్రభుత్వం వారు ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టరు యం. నటరాజన్ వర్సర్‌లో పర్సన్ డాక్టరు బి. రామమూర్తిగార్ల సేవను కూడా మహిళా సభవారి నర్సింగ్ హోంకు లభించేలాగు.

ఈ కేంద్రం ఏర్పాటువలన అంగవైకల్య శిశు పునరావాసమునకు దక్షిణాదిన సౌకర్యాలు లేనిలోపం కొంతవరకు తీరుతుంది. దీర్ఘకాలం చికిత్స పొందే వారికి ఈ కేంద్రంలో మహిళా సభ విద్యా సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయదలచారు. భారత ప్రభుత్వంతో సంప్రదించి ఈ కేంద్రంలో మొదలు 6-11 ఏళ్ళ వయస్సు పిల్లలకు 1 నుండి 5 వ తరగతి వరకు విద్యా సౌకర్యం ఏర్పాటు చేయాలని నిశ్చయించారు. రెండవ దశలో 1960-62 నుండి 11-14 ఏళ్ళ వయస్సు వారికి మాధ్యమిక తరగతి విద్యా బోధనకు ఏర్పాటు చేస్తారు. 15-17 ఏళ్ళ వయస్సు వారికోసం ఒక వర్క్‌షాప్ కూడా ఏర్పాటువుంది.

50 మంది ప్రాథమిక పాఠశాల దశ పిల్లలకు వీలుగా రు 2,25,000 లతో కేంద్రమునకు భవన నిర్మాణము జరుగుతోంది.

ఈ సత్కార్యానికి ఉదారంగా సాయపడి జయప్రదం చేయవలసిందిగా కోరుతూ ఆంధ్ర మహిళా సభవారు ప్రజానికానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ పథకమును పంపర్ప ప్రణాళికలో చేర్చడానికి కేంద్ర ప్రభుత్వంవారు అంగీకరించారు.

చిన్న ఉద్యోగులకు కడపలో గృహాలు

కడప, నవంబరు 26: తిక్కుడ చేతవాల ఉద్యోగుల కోసం కడప పురపాలక సంఘం కటింపట్ల 16 నివాసగృహాలకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి నిన్న ప్రారంభోత్సవం చేశారు. సభకు పురపాలక సంఘం అధ్యక్షుడు కాసిన సభ్యుడు శ్రీ మహమ్మద్ రహంతుల్లా అధ్యక్షత వహించారు.

కడపలో రోడ్ల అభివృద్ధికి అప్పుగానో, సహాయంగానో రు 3 లక్షలు ప్రభుత్వం చేతి ఇప్పించవలసినదిగా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులకి శ్రీ రహంతుల్లా విజ్ఞప్తి చేశారు.

ఈ పథకం ప్రకారం పురపాలక సంఘ సుమారు స్థలాలకోసం రు 24 850 ల ఖర్చుతో 6 భవనాలూ, జవానులకోసం ఇంకో రు 24,850 ఖర్చుతో 10 భవనాలు నిర్మించారు. రు 60,000 ఖర్చుతో ఇంకా 10 భవనాలను త్వరలో నిర్మిస్తామని నివేదికలో కమీషనరు శ్రీ రామచంద్రారెడ్డి వివరించారు. ఇంజనీరు శ్రీ సూర్యనారాయణ

క్రీడారంగం

హైదరాబాదుకు గులామ్ అహ్మద్ ట్రోఫీ

పాఠశాలల క్రికెట్ టూర్నమెంటు

దక్షిణ మండలం ఫైనల్‌లో మద్రాసుపై గెలుపు

మద్రాసు, డిసెంబరు 1: అంతర పాఠశాలల క్రికెట్ టూర్నమెంటు దక్షిణమండలం ఫైనల్‌లో మొదటి ఇన్నింగ్సు ఆధిక్యంతో హైదరాబాదు జట్టు నిన్న ఇక్కడ మద్రాసును ఓడించి ఈ ఏడాది కూడా గులామ్ అహ్మద్ ట్రోఫీ గెలిచినది.

మద్రాసు జట్టు మొదట ఇన్నింగ్సులో హైదరాబాదు కన్న 88 పరుగులు తక్కువ చేసినది. మద్రాసు ఇన్నింగ్సులో జహీద్ అలీఖాన్ చాలా ఏకాగ్రతతో బాగా చేసి 39 ఓవర్లలో 81 పరుగులకు వాలుగు వికెట్లు తీసుకొన్నాడు.

తరువాతి హైదరాబాదు జట్టు వాలుగు వికెట్లకు 59 పరుగులు చేసి రెండవ ఇన్నింగ్సు ముగిసినట్లు ప్రకటించారు. ఆట ముగిసేసరికి మద్రాసు జట్టు రెండవ ఇన్నింగ్సులో రెండు వికెట్లు నష్టానికి 32 పరుగులు చేశారు.

ఈ పోటీ మెరీనా మైదానంలో జరిగినది.

ఆట ముగిసిన తరువాత ఉభయ పక్షాల గౌరవార్థం మద్రాసు క్రికెట్ సంఘం కార్పొరేషన్ స్టేడియమ్‌లో విందు చేసినది. క్రికెట్ సంఘ అధ్యక్షుడు శ్రీ ఎమ్. ఎ. చిదంబరం హైదరాబాదు కెప్టన్ షహీద్ యార్ ఖాన్‌కు గులామ్ అహ్మద్ ట్రోఫీ బహూకరించారు. ఈ సందర్భంలో గెల్చిన ఉత్తమోత్తమ ఆటగాళ్ళకు కూడా బహుమతులు పంచిపెట్టారు:

గులామ్ అహ్మద్ బహుమతులు: బాట్స్‌మన్-షహీద్ యార్ ఖాన్ (హైదరాబాదు) బౌలర్-జి. కౌశల్ (మైసూరు) ఆల్ రౌండర్-ఎస్. మణి (మద్రాసు) వికెట్ కీపర్ బాట్స్‌మన్-ఎమ్. థామస్ (హైదరాబాదు.)

ఎ. పట్టాభిరామ్ బహుమతులు: (మద్రాసు ఆటగాళ్ళకు మాత్రం): బాట్స్‌మన్-డి. ఎలెనిజర్. బౌలర్-పి. ఎస్. రామచంద్రన్, వికెట్ కీపర్ బాట్స్‌మన్-ఎస్. రామ్, ఆల్ రౌండర్ ఎ. పాజహాన్. భవిష్యత్తులో వృద్ధి తెచ్చుకోగల ఆటగాళ్ళు-ఎ. జి. సత్యేంద్ర సింగ్, టి. నారాయణమూర్తి.

ఫైనల్ స్కోరు కార్డులు:

హైదరాబాదు-180; వాలుగు వికెట్లకు 59 పరుగులు చేసి రెండవ ఇన్నింగ్సు ముగిసినట్లు ప్రకటించారు. (షహీద్ అలీఖాన్ 26).

మద్రాసు-92/ఎస్. మణి 34, నిరంజన్ సింగ్ 29; జహీద్ అలీఖాన్ 31 పరుగులకు వాలుగు); రెండు వికెట్లకు 32.

కాప్టన్‌గా షహీద్ యార్ ఖాన్ నియామకం

పూనాలో జరుగనున్న కూచ్ బీహార్ ట్రోఫీ అఖిల భారత పాఠశాలల క్రికెట్ టూర్నమెంటులో పాల్గొనే దక్షిణ మండలం జట్టుకు ఈ దిగువ పేర్కొన్న ఆటగాళ్ళు ఎన్నికైనారు:

షహీద్ యార్ ఖాన్ (హైదరాబాదు-కాప్టన్), ఎస్. మణి (మద్రాసు-వైస్ కాప్టన్), ఎమ్. థామస్ (హైదరాబాదు-వికెట్ కీపర్). అబ్దుల్ హై, జహీద్ అలీఖాన్, అబీద్ జైనులాబ్దీన్ తకియుద్దీన్ ఖాన్ (హైదరాబాదు) ఎ. ఎస్. శాస్త్రి (ఆంధ్ర), ఎ. డి. మంచన, డి. కౌశల్, బి. బాలు దేవన్, వి. ఆనందిగానన్ (మైసూరు) ఎస్. నిరంజన్ సింగ్, ఎ. పాజహాన్, పి. ఎస్. రామచంద్రన్ (మద్రాసు).

శ్రీ ఎస్. రామగుర్తై మానేజరుగా ఎన్నికైనారు.

కాల్‌టెక్స్ ఓటమి

రోవర్స్ కప్ ఫుట్‌బాల్

బొంబాయి, నవంబరు 30: రోవర్స్ కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో నేడు ఫీనిక్స్ మిల్స్ స్పోర్ట్స్ క్లబ్ జట్టు ఒక్క గోలుతో కాల్‌టెక్స్ స్పోర్ట్స్ క్లబ్ (బొంబాయి)ను ఓడించినది. క్వార్టర్ ఫైనల్స్‌లో ఫీనిక్స్ మిల్స్‌కు, ఆంధ్రప్రదేశ్ పోలీసుకు పోటీ జరుగుతుంది.

సీనియర్ డివిజన్‌లో కొత్తగా చేరిన జట్టు ఫీనిక్స్ మిల్స్. అనగ్యాలమైన మూడు జట్లలో కాల్‌టెక్స్ ఒకటి. పైగా క్రిందటి ఏడాది గోర్డన్ కప్ గెలిచినది. అలాంటిది కాల్‌టెక్స్‌ను ఫీనిక్స్ మిల్స్ ఓడించడం దిగ్భ్రమ కలిగించినది.

ఈ వేళ ఆటలో ఫీనిక్స్ మిల్స్‌దే పైచేయిగా ఉన్నది. ఫార్వర్డ్సు బంతి తన్నడంలో మరికొంత నేర్పు ప్రదర్శించితే ఇంకా చాలా గోల్స్ చేస్తే ఉండేది. ఆటకు అదనంగా ఇచ్చిన స్వల్పకాలంలో ఫీనిక్స్ మిల్స్ రైట్ ఇన్ మీరాండా గోలు చేసి తన జట్టుకు విజయం చేకూర్చినాడు.

క్వార్టర్ ఫైనల్ రౌండులో నేడు తూర్పు బెంగాల్ క్లబ్ (కలకత్తా) జట్టు, సికింద్రాబాదు ఇ. ఎస్. ఇ. కంద్రానికి జరిగిన పోటీ డ్రా అయినది. ఉభయ పక్షాలవారు చెరొక గోలు చేశారు.

క్వార్టర్ ఫైనల్ రౌండులో వాలుగు పోటీలు, రెండవ రౌండులో ఇంకా ఒక పోటీ జరగవలసి ఉన్నది.

మొన్న శనివారంనాటి కుంభవృష్టి మూలంగా మద్రాసు-తిరుచినాపల్లి మార్గంలో విల్లుపురం వద్ద పెద్ద పెద్ద గండ్లు పడ్డవి, రోడ్డుమధ్యలో కొనుకొని గతకపోకలకు అటంకం ఏర్పడ్డది.

ఆస్ట్రేలియా గెలుపు

రావల్పిండి, నవంబరు 30: ఆస్ట్రేలియా జట్టు నేడు ఇక్కడ మూడు వికెట్ల తేడాతో పాకిస్తాన్ అధ్యక్షుని జట్టును ఓడించినది.

ఈ పోటీలో గెలుపొందడానికి ఆస్ట్రేలియా జట్టు ఈవేళ రెండవ ఇన్నింగ్సులో 116 పరుగులు చేయవలసి వచ్చినది. ఏడు వికెట్ల నష్టానికి 117 పరుగులు చేసి ఆస్ట్రేలియా బృందం విజయం సాధించారు.

వార్నర్ ఒంటరి అవుటు కాకుండా 52 పరుగులు చేసి ఆస్ట్రేలియాకు విజయం చేకూర్చినాడు.

స్కోరు వివరాలు: పాకిస్తాన్ అధ్యక్షుని జట్టు మొదటి ఇన్నింగ్సు 132 (షహీద్ మహమ్మద్ 48; లిండ్వాల్ 27 పరుగులకు వాలుగు.)

ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్సు—139 (నూకీ 36, ఫారీ 28, హాక్వ్ 33) పాకిస్తాన్ అధ్యక్షుని జట్టు రెండవ ఇన్నింగ్సు—122 (అలీముద్దిన్ 50, జాఫర్ అల్తాఫ్ 35.)

ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్సు—బాట్సల్ 8, సీవెస్ 1, నూకీ 9 బర్జెస్ హాక్వ్ 28, ఒనీల్ (నాట్ అవుటు) 52 జార్మన్ 0, లిండ్వాల్ 10, మెక్కిఫ్ (నాట్ అవుటు) 2 ఎక్స్‌ట్రాలు. మొత్తం ఏడు వికెట్లు 117. వికెట్లు పడ్డ మైన దశలు: 1-11, 2-13, 3-20, 4-42, 5-68, 6 67, 7-10-6.

బౌలింగు వివరాలు:

ఇంతిఖాబ్ బాలక్	19.8-2-79-8
ముసీర్ మాలిక్	19 9-80-4

పాకిస్తాన్‌తో మూడవ క్రికెట్ టెస్టులో పాల్గొనడానికి ఆస్ట్రేలియా జట్టు రేపు ఇక్కడి నుంచి కరాచీ వెళ్ళుతారు.

ఆకాశవాణి

గురువారం, డిసెంబరు 3

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-40 భక్తి రంజని 7 తె. వా. 7-15 (విజయవాడ నుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8 అం. వా. 8-15 హిం. వా. 8-30 హిందూస్తానీ సంగీతపాఠము.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1వస్త్రీల కార్యక్రమము (ఉర్దూ) 1-30 జీవన చేనమ్: ఫుజల్ 1-50 తె. వా. 2 శాస్త్రీయ సంగీత 2-10 ఉ. వా. 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 2-50 వాతావరణ సూచన. 3 45 విజయవాడ నుండి రిలే).

సా॥ 6 సాంకేతిక ప్రకటనలు 6-15 మరాఠీ క్రోతేకు 7 తె. వా. 7-15 ఉర్దూ పద్యపఠనము 7-30 నిమిషం తీరికి ఉంటేవా; నిరుద్యోగి (ప్రసంగం) 7 45 రాగం, తానం, పల్లవి 8-30 రేడియో వార్తావాహిని 8-45 సుగమ సంగీత్ 9 అం. వా. 9.15 ఉ. వా. 9.30 భారత పారిశ్రామిక కౌశల వృద్ధి: ఫీనర్ 10 మారెళ్ళ కేశవరావు: వయోలిన్ 10-10 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 (ఎ) వలె

(30.86 మీటర్లు)

మ॥ 12-30 (ఎ) వలె 1 సి. సుందరమ్మ 1-30 (ఎ) వలె 2-10 శాస్త్రీయ సంగీతము 2-20 సి. సుందరమ్మ 2.50 వాతావరణ సూచన 3 45 (ఎ) వలె

(60.14 మీటర్లు)

సా॥ 6 (ఎ) వలె 6.15 గ్రామస్థుల కార్యక్రమము 7 తె వా 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 (ఎ) వలె 9 15 లలిత సంగీత్ 9-30 (ఎ) వలె 10 30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6 40 భక్తి రంజని 7 తె. వా. 7-15 తిరుపతి డి. వెంకటేశ్వరాయలు: వాద్యస్వరం 7-45 సంగీత శిక్షణ 8 అం. వా. 8-15 హిం. వా.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే) 1 ఎమ్. వి రమణమూర్తి 1-30 లలిత సంగీతం 1-50 తె. వా. 2-30 క్లాసికల్: 3-45 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు.

సా॥ 6 సాంకేతిక ప్రకటనలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె. వా 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 (హైదరాబాద్ నుండి రిలే) 7-45 (మద్రాసు నుండి రిలే) 8.30 ఛిల్లీ వలె 8 45 వర్తమాన సంకేతం 9 అం. వా. 9.15 ఫిల్మ్ సంగీతం 9-30 ఎమ్. వి. రమణమూర్తి 10.00 వాద్యస్వరం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(819.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళ గానం 7.00 తుదిప్పాడలి కళలో 7 15 తమిళమున వార్తలు 7-30 ఎస్. శ్యామల 8-00 మధురగీతం.

మ॥ 12 30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (తమిళము) 1-00 మహిళా నుండలి 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2-00 తమిళము వా. 2.40 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (తమిళము)

సా॥ 5 30 పి. సి. వలె శివ్వాద్యస్వరం 6-05 ప్రాంతీయ కొయిదకళి 6-15 (తిరుచ్చినుండి రిలే) 7-15 తమిళమున వా. 7-30 ప్రసంగం (తమిళము) 7-40 వాద్యసంగీతం 7-45 రాగం తానం. పల్లవి కి ఛిల్లీవలె 8-40 వాద్య సంగీతం 8-45 సంగీతమాల 9-00 పట్టమ జెకృష్ణన్ 9-30 సంగీత మృదంగం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211 8, 41.32 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ వలె, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత మంజరి. 7-30 ఎ వలె, 8-00 ఆంగ్లము వార్తలు.

(211 3, 31.28 మీటర్లు)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమము (తమిళము), 12-30 ఎ వలె. 1-00 కదంబం, 1-30 అం. వా. 1-40 గాత్ర సంగీతం, 1-50 తె. వా. 2-00 లలిత సంగీతం. 2-10 ఎ వలె.

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతము. 5-50 సాంకేతిక ప్రకటనలు, 6-00 అం. వా. 6 05 ఎ వలె, 6-15 బి. ఎస్. లలితాబాయ్, 7-00 తె. వా. 7-15 వీణాద్వయము: నిలయ విద్వాంసులు. 8-30 క్రోతలు కోరినపాటలు, 9-00 అం. వా. 9-15 ఆంగ్ల ప్రసంగం, 9-25 వాద్య సంగీతం, 9-30 ఎ వలె, 10-30 ప్రసార సమాప్తి.

మల్లయ్య జట్టు గెలుపు

శేషారావు మెమోరియల్ బాల్ బాడ్మింటన్

ఫైనల్: మూడు గేమ్స్‌లో జయశ్రీ ఓటమి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

రాజమండ్రి నవంబరు 30: శేషారావు మెమోరియల్ అఖిల భారత బాల్ బాడ్మింటన్ టూర్నమెంటు ఫైనల్‌లోనిన్న మల్లయ్య జట్టు 'ఎ' (కాకినాడ) మూడు గెమ్సులో జయశ్రీ (కాకినాడ) జట్టును ఓడించినది.

ఈ టూర్నమెంటు పోటీల ఫలితాలు ఈ దిగువ పేర్కొన్న విధంగా ఉన్నవి.

నవంబరు 27 పాయంకాలం-మల్లయ్య ఫైవ్స్ (కాకినాడ) 29 12, 29.10 స్కోరుతో ఐ. ఎల్. టి. డి. క్లబ్ (రాజమండ్రి)ను, భారత్ మోటార్స్, క్లబ్ (రాజమండ్రి) జట్టు 28.29 29-20 29-17 స్కోరుతో ఆర్. ఆర్ సి. (సికింద్రాబాదు)ని ఓడించినది.

28 వ తేదీ-జయశ్రీ (కాకినాడ) జట్టు 28-14, 29 25 స్కోరుతో విజయవాడ పోలీస్ క్లబ్‌ను; పిచ్చయ్య జట్టు (తంగిరాల) 23-29, 29-21, 29 21 స్కోరుతో చిన్నామెమోరియల్ (ఎంగర)ను మల్లయ్య ఫైవ్స్ 'ఎ' (కాకినాడ) 9-29, 29-28, 29-26 స్కోరుతో పిచ్చయ్యజట్టు (తంగిరాల)ను ఓడించినవి.

సెమిఫైనల్ రౌండులో మల్లయ్య ఫైవ్స్ 'ఎ' (కాకినాడ) 29-11, 29-11, 29-15 స్కోరుతో భారత్ మోటార్స్ క్లబ్ 'సి' (రాజమండ్రి)ని; జయశ్రీ (కాకినాడ) జట్టు 29-24, 29 17, 26-29, 29-10 స్కోరుతో మల్లయ్య ఫైవ్స్ 'బి' (కాకినాడ) ని ఓడించినవి.

29 వ తేదీని ఫైనల్‌లో మల్లయ్య ఫైవ్స్, 'ఎ' (కాకినాడ) 29 26. 29-16, 29-28 స్కోరుతో జయశ్రీ (కాకినాడ) ను ఓడించినది.

జట్టు: మల్లయ్య ఫైవ్స్ 'ఎ'—ఆర్. సూర్యనారాయణ, కిరీమ్. భాస్కరాచార్యులు, ఎస్ వి. మల్లయ్య. ఎస్. వేణుగోపాలం (కృష్ణ).

జయశ్రీ—పి. రామారావు, ఆర్. శేషారావు. ఆర్. వి. అప్పారావు. పల్లె రామకృష్ణారావు, ఎల్. రామారావు.

సాయంకాలం జరిగిన పథకం పురపాలక సంఘం కమిషనరు శ్రీ కొత్తి రామకృష్ణయ్య చౌదరి అధ్యక్షతన పరిహించి బహుమతులు పంచిపెట్టారు. కార్యదర్శి శ్రీ పి. మృత్యుంజయరావు నివేదిక సమర్పించారు. పరిశీలకుడు శేషారావు మెమోరియల్ ట్రోఫీ, ఉభయ పక్షాల ఆటగాళ్ళకు రజత పాత్రలు, అమలాపురం రాజా బాడ్మింటన్ క్లబ్ అటగాడు 'అబ్బాయి'కి ప్రత్యేకంగా రజత పాత్ర బహూకరించారు. ఈ ట్రోఫీ, శ్రీ తిమ్మగిడి సుబ్బారావు తమ పోడరుని స్మారక చిహ్నంగా విరాళంగా ఇచ్చారు.

ఒంగోలు జాతిపశువుల కొనుగోలు

ఒంగోలు, నవంబరు 27: పశుసంపద శాఖ డెప్యూటీ డైరెక్టరు డాక్టరు బి. ఎ. పిరాజీ, గోశాల అభివృద్ధి శాఖాధ్యక్షుడు శ్రీ దశరథరామయ్య పశుసంపద శాఖాధికారి శ్రీ బి. బెంజమిన్. జిల్లా పశువైద్య శాఖాధికారి డాక్టరు బి. వెంకటరత్నం, నెల్లూరు, రాజమండ్రి కేంద్రగ్రామాల శాఖాధికారులు శ్రీ పి. నారాయణరెడ్డి, పొంబళి రావుగారలు ఈనెల 25, 26 తేదీలలో ఒంగోలు పశువుల సంతలో 11 గిత్తలను, 12 పుంగనూరు కొన్నారు. గిత్తల సగటు ధర 1051 రూపాయలు. వీటిని గడ్డంలోని కేంద్రగ్రామాలకు పంపుచేయిస్తారు. (స్వ. వి.)

బుడాపెస్ట్‌లో శ్రీ క్రుశ్చేవ్

సతీసమేతంగా రాక

బుడాపెస్ట్, నవంబరు 29: సోవియట్ ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్, సతీసమేతంగా సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గం నాయకుడుగా నిమంత్రణంమీద హేడెస్పెస్టుకి వచ్చారు. హంగరీ పంచవర్ష ప్రణాళిక, 1956 నుంచి హంగరీ అభివృద్ధికన్నా సమస్యల పరిశీలనకు హంగరీ కమ్యూనిస్టు కాంగ్రెస్ వాలుగురోజుల రహస్య సమావేశాలు జరగనున్నాయి.

25 నయాపైసల నాణెములు

న్యూఢిల్లీ, నవం 29: 1959 డిసెంబరు ఒకటవ తేదినుంచి 25 నయా పైసల నాణేములను దేశంలోని రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియాగా అన్నిశాఖ ట్రెజరీలూ, పబ్లిక్ ట్రెజరీలూ చెలామణీలోకి తీసుకువస్తాయి. ఇవి పరిశుద్ధమైన నికెల్ తయారుచేయబడిన సుందర నాణెములు. ఈ నాణెము ఒక్కొక్కదాని బరువు 2.5 గ్రాములు. ఇది ప్రస్తుతం చెలామణీలోవున్న పావలా కాసుల కంటె కొంచెం బరువు తక్కువ. మున్ముందు దేశంలోని టంకశాలలు వీటిని హెచ్చుగా తయారుచేసిన కొలదీ హెచ్చుగా మనలోకి తీసుకువస్తారు. ఈ కొత్తవి పాత పావలాలు మీ బాటుగా చెలామణీలో వేవుంటాయి. వీటిని జారీచేయడంవల్ల ప్రభుత్వం పాత పావలాలను చెలామణీలోనుంచి ఉపసంహరించి పోవడం లేదని ఆర్థిక సంస్థత్వశాఖ ఆర్థిక వ్యవహారాల విభాగంవారు నేడొక ప్రకటనలో ప్రకటించారు.

గురజాడ అప్పారావు జయంతి

హైదరాబాద్, నవంబరు 30:—జెకోస్లోవేకియా సమితి తరపున గురజాడ అప్పారావు జయంతి డిసెంబరు 2 వ తేదీ బుధవారం సాయంత్రం 5-30 కు శ్రీ బూరుగు మహాదేవప్రసాద్ గారి హాలులో (కింగ్స్‌వే, సికింద్రాబాద్) జరుగుతుంది. శ్రీ తాపీ ధర్మారావు అధ్యక్షత వహిస్తారు.

ఆధునిక సమూనాలో
అశోక్ ఇంజనీరింగ్ & కన్‌స్ట్రక్షన్ కంపెనీ
కలకత్తా.
వారిచే తయారైన
అశోక్ కాంక్రీట్ వైబ్రేటర్స్
కావలసినవారు మాతో సంప్రదించండి.
సోల్ ఏజెంట్లు:
జే. బి. అద్వాని & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
లోన స్క్వేర్, బ్రాడ్వే, మద్రాసు-1.
& మటన్ చెర్రి, కొచ్చిన్-2.

TELERAD Hi-Fi లో శ్రేష్ఠమైనవి
టెలిఫంకన్ (జర్మన్) వారి నిర్మాణం
అద్భుతమైన స్పష్టత్వం హై ఫైడిలిటి శబ్దగ్రహణ శక్తి అమర్చబడినందుకు మీరు హెచ్చు స్థాయిలోను, మంద్ర స్థాయిలోను స్పష్టంగా శబ్దములు వినవచ్చును. దీని హుందా...విలువైన కాబినెటు స్పష్టమైన శబ్దగ్రహణనిర్మాణము...విచక్షణాపరులందరినీ తప్పక పంత్సప్రేరచగలదు.



మాడల్ డి 778 WK-Hi-Fi 7 VALVES 5 BANDS
వెల...రు. 785: పన్నులు అదనం
TELERAD PVT. LTD., Bombay-10.
ఆంధ్ర, మద్రాసు రాష్ట్రములకు డిస్ట్రిబ్యూటర్లు:
ఓబుల్ రెడ్డి మద్రాసు ప్రైవేట్ లిమిటెడ్.
81, జనరల్ పాటర్స్ రోడ్, మద్రాసు-2. ఫోన్ నెం. 84830
డిస్ట్రిక్టు డీలర్లు:- 1. గుంటూరు: పి. ఓబుల్ రెడ్డి & కంపెనీ 2. హైదరాబాద్ హిందీ ఎలెక్ట్రికల్స్, 3. నెల్లూరు: పి. ఓబుల్ రెడ్డి & కంపెనీ 4. విజయవాడ: నేషనల్ ఎలెక్ట్రికల్ అప్లయన్సెస్. 5. విశాఖపట్నం: ఇంటర్నేషనల్ రేడియో సర్వీసు డీలర్లు: 1. చిత్తూరు: పాపులర్ ట్రేడింగ్ కంపెనీ 2. ఏలూరు: కిసాన్ ఇంజనీరింగ్ కంపెనీ 3. కాకినాడ: నేషనల్ ఎలెక్ట్రికల్ స్టోర్స్ 4. మచిలీపట్నం: వారణాశి & కంపెనీ 5. రాజమండ్రి: శ్రీరామా కార్పొరేషన్ 7. సికింద్రాబాద్: భారత్ ఇంజనీరింగ్ కార్పొరేషన్ 8. తణుకు: రేడియో పేల్సు & సర్వీసు 9. కడప: విజయా రేడియో కంపెనీ.

ఉత్సాహంగా, అందంగా వుండండి
తలవెంట్రుకలను చక్కగా దువ్వుటకు, దినమంతా చెదరకుండా వుంచుటకు ఉపయోగించే ఉత్తమమైన హేర్ క్రీమ్. వెంట్రుకలకు నాణ్యతను, ప్రకాశము నిచ్చును. పెద్ద మూతిగల—నేలకు గా తీయుటకు అనుకూలమైన మూతిగల—జాడీలలో లభించును.
లయిజూ
హేర్ క్రీమ్
ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా-29.
మద్రాసు బ్రాంచి ఆఫీసు: నెం. 5/149 బ్రాడ్వే, మద్రాసు-1.

PLM
GIVE YOUR WARE PACK LABEL MARK CARE
మీ సరకులు కట్టదిట్టముగా ప్యాక్ చేయబడునట్లు
సక్రమముగా అడ్రసు చీటీలు అంటించునట్లు, గుర్తింపబడునట్లు, ... మన లైబ్రేలకు నష్టము రాకుండునట్లు,...
మీ సరకులు నమ్మకంగా సకాలంగా గమ్యస్థానం చేరేట్లు...నష్టసరిహారము కోరుటలో మీ కాలము వృథావ్యయపర్చుకుండునట్లు చూచుకోవలెను.
ఆలస్యము, నష్టము కలుగకుండుటకు - గుర్తించుకోండి
* సరకులు దిట్టమైన కేసులలో ప్యాక్ చేయుటకు, సరిగా ఎదిలంగా చీలలు కొట్టుటకు
* మరొక అడ్రసుచీటీలోపలవుంచుటకు
* పాతగుర్తులన్నీ తొలగించుటకు
* తాకిడికి, వీటికి నిలువగలిగేట్లు సరళంపై లైనింగు చుట్టుటకు
* సరిగా గుర్తు పెట్టుటకు
* అడ్రసు, సరిగా పెద్ద అక్షరాలతో, వివరంగా వ్రాయుటకు
* రవాణాచేసే సరకుల వివరము తెలుపుటకు
ISSUED BY EASTERN RAILWAY AND SOUTH EASTERN RAILWAY
PLM

నిర్లక్ష్యంగా లారీ నడిపినందుకు శిక్ష

ఒంగోలు అదనపు మున్సిఫ్ మేజస్ట్రేట్ తీర్పు

ఒంగోలు, నవంబరు 27: లారీని నిర్లక్ష్యంగా అతి వేగంగా నడిపి ప్రయాణీకులలో ఒకరి మరణానికి కారణమైన నేరానికి వాలు పర్తి జెంకి లేళ్ళపల్లికు 9 నెలల కఠిన శిక్షను ఒంగోలు అదనపు మున్సిఫ్ మేజస్ట్రేట్ శ్రీ బి. దశరథ రామిరెడ్డి విధించారు.

1959 ఫిబ్రవరి 2 వ తేదీన ఈ నేరం జరిగింది. ఒంగోలు నుంచి కుంచెకమ్మ వైపునకు లారీని నిందితుడు నడుపుతున్నాడు. విడుకుండ్ల పాడువద్ద రోడ్డు మీద ఒకావు నుంచొన్నది. లారీవాయి రోడ్డు పక్కన వెళ్లుటకు కొట్టి కొనితీసికుంటలేదు. అప్పుడు అందులోని ఇద్దరు ప్రయాణీకులకూ బాగా గాయాలు తగిలినవి. వారిలో ఒకరు ఒంగోలు ఆసుపత్రిలో మరణించారు.

ఒంగోలు తాలూకా పోలీసులు అభియోగపత్రం దాఖలుచేశారు. నిందితుల తరఫున శ్రీ ఎస్. రంగారావు, వేణుగోపాల్ తరఫున శ్రీ ఆర్. సామంజరావు వాదించారు. (స్వ. వి.)

Printed and Published at Madras by S. Kadha Krishna Rao for The Andhra Patrika Press (Estates (Private) Ltd., 5 & 7 Thambu Chetty St. Madras-1. Editor: S. Sambha Prasad. Phone: Madras 2544 & 21747; Hyderabad 5703.